



# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 13-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:92 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## అహ్మదాబాద్ విమాన దుర్ఘటన...

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే, ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో గురువారం (జూన్ 12) ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద వివరాలు, సహాయక చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

### 'కొవిడ్ కొత్త వేరియంట్ పై ఆందోళన
# అవసరం లేదు

- కొవిడ్ కొత్త వేరియంట్ పై ఐసీఎంఆర్ మాజీ డీజీ డాక్టర్ బలరాం భార్గవ భరోసా
- సార్స్ కోవ్ 2 వైరస్ సహజ పరిణామమే కొత్త ఎక్స్ ఎఫ్ జీ వేరియంట్ అన్న డాక్టర్ భార్గవ
- అప్రమత్తంగా ఉండాలే తప్ప ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న డాక్టర్ భార్గవ


2

న్యూఢిల్లీ,జూన్12,(నిజం చెపుతాం) దేశంలో ఈ ఏడాది కరోనా కేసులు మళ్లీ నమోదు అవుతుండటంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ సంవత్సరం జనవరి నుంచి జూన్ 11 వరకు దేశంలో కొవిడ్ -19 సాధారణ కేసులు ఏడు వేలకు పైగా నమోదయ్యాయి. 74 మరణాలు సంభవించాయి. ఈ కేసులు తీవ్రమైనవి కానప్పటికీ, ఆసుపత్రుల్లో వెంటిలేటర్లు, ఐసీయూ పడకలు, మందులు, ఆక్సిజన్ అందుబాటులో ఉంచుకోవాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది.

### మెగా డీఎస్సీ, పెట్టుబడులతో ఉపాధి
# కల్పన దిశగా అడుగులు

**- 'పేదల సేవలో' నుంచి 'తల్లికి వందనం' వరకు పలు పథకాలు ప్రారంభం**

- ఏపీలో కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి
- ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక చేయూత
- రాజధాని, పోలవరం పనులకు మళ్లీ ఊపు
- సంక్షేమ పథకాల జోరు.. అభివృద్ధి పనుల్లో వేగం: ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం

2




అమరావతి,జూన్12,(నిజం చెపుతాం) రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో గురువారంతో ఏడాది పూర్తి చేసుకుందని.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలతో రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం ప్రతిరోజూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.గడిచిన ఏడాది కాలంలో అనేక ఆర్థిక సవాళు ,, సమస్యలను అధిగమించి పలు కీలక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమల్లోకి తెచ్చినట్టు చంద్రబాబు వివరించారు. 'పేదల సేవలో', 'పెన్షన్లు', 'అన్న క్యాంటీన్లు', 'దీపం-2', 'తల్లికి వందనం', 'మత్స్యకార సేవలో' వంటి ఎన్నో పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చామని తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుట్టామని, పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ప్రైవేటు రంగంలోనూ ఉపాధి కల్పనకు పటిష్టమైన అడుగులు వేశామని చంద్రబాబు వివరించారు. .



### అహ్మదాబాద్‌లో కుప్పకూలిన
# ఎయిర్ ఇండియా విమానం

**మృతుల సంఖ్య ఇప్పుడే చెప్పలేమన్న అహ్మదాబాద్ సీపీ మాలిక్**

- ప్రమాద సమయంలో విమానంలో 242 మంది, ఒకరు సురక్షితం
- జనావాసాలు, మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడ్డ విమానం
- భారతీయులతో పాటు బ్రిటన్, పోర్చుగల్, కెనడా పౌరులు ప్రయాణం

జూన్12,(నిజం చెపుతాం) విమాన ప్రమాదంలో మరణించిన వారి సంఖ్యపై ఇప్పుడే స్పష్టత ఇవ్వలేమని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జి.ఎస్. మాలిక్ తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో సిబ్బందితో సహా మొత్తం 242 మంది ఉన్నారని, వారిలో ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని ఆయన వెల్లడించారు.వివరాల్లోకి వెళితే, ప్రమాదానికి గురైన విమానంలో 11ఏ సీట్లో ప్రయాణిస్తున్న వ్యక్తి సురక్షితంగా బయటపడ్డాడని, ప్రస్తుతం అతనికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

### నిధుల కేటాయింపుల్లో
# ప్రభుత్వం విఫలం

- గ్రామ పంచాయతీలకు 16 నెలలుగా నిధులు అందడం లేదన్న హరీశ్ రావు
- బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని వ్యాఖ్య


2

### చార్మినార్, ఫలక్‌నుమా వద్ద
# మెట్రో పనులకు బ్రేక్

- హైదరాబాద్ మెట్రో రెండో దశ పనులకు హైకోర్టు తాత్కాలిక బ్రేక్
- చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ దగ్గర పనులు ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు
- వారసత్వ కట్టడాలకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ పిల్


2

### నాలుగు రోజులు దంచికొట్టనున్న
# వానలు..

- తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసిన ఐఎండీ
- జూన్ 15 వరకు కొనసాగనున్న భారీ వర్షాలు, ఉరుములు, ఈదురుగాలులు
- 10 జిల్లాల్లో అతి భారీ వర్షాలకు అవకాశం



2

హైదరాబాద్,జూన్12,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు వర్ష సూచన జారీ చేస్తూ, జూన్ 15వ తేదీ వరకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.వివరాల్లోకి వెళితే... గురువారం రాష్ట్రంలోని కనీసం 10 జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది.

### తెలంగాణలో పునఃప్రారంభం కానున్న
# ప్రభుత్వ సినీ అవార్డులు

- ప్రజా గాయకుడు గద్దర్ పేరుతో ఈ ఏడాది పురస్కారాలు
- ఉత్తమ చిత్రానికి హీరో, హీరోయిన్, దర్శకుడు, నిర్మాతకు అవార్డు
- జూన్ 14న హైదరాబాద్ హైటెక్స్‌లో అవార్డుల ప్రదానోత్సవం
- 2014 నుంచి 2023 వరకు చిత్రాలకు ఈ పురస్కారాలు
- దిల్ రాజు మీడియా సమావేశంలో వివరాల వెల్లడి

2



### తెలంగాణలో పెద్ద ఎత్తున ఐఏఎస్
# అధికారుల బదిలీలు

**మొత్తం 36 మంది అధికారులకు స్థానచలనం కల్పిస్తూ ఉత్తర్వులు**


- హైదరాబాద్ కొత్త కలెక్టర్‌గా హరిచందన దాసరి నియామకం
- పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ జిల్లాల కలెక్టర్ల మార్పు
- కీలక శాఖలకు నూతన సారథులు, తక్షణమే బాధ్యతలు చేపట్టాలని ఆదేశం

2




హైదరాబాద్,జూన్12,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర పరిపాలన యంత్రాంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల ద్వారా మొత్తం 36 మంది ఐఏఎస్ అధికారులకు కొత్త పోస్టింగ్‌లు కేటాయించారు. వీరిలో పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ శాఖల అధిపతులు, జిల్లా కలెక్టర్లు ఉన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎన్. శ్రీధర్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు.

### ఆదిలాబాద్ జిల్లాలో
# వర్ష బీభత్సం


2

- ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో ఆరుగురు రైతులు మృతి
- గాదిగూడ మండలం పిప్పిరిలో నలుగురు మృతి, 10 మందికి తీవ్ర గాయాలు

# ఘోర విమాన ప్రమాదం...


2

- అహ్మదాబాద్ లో కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- టేకాఫ్ అయిన క్షణాల్లోనే కూలిన విమానం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అమిత్ షా

## కొవిడ్ కొత్త వేరియంట్ పై ఆందోళన అవసరం లేదు': డాక్టర్ బలరాం భార్గవ

దేశంలో ఈ ఏడాది కరోనా కేసులు మళ్లీ నమోదు అవుతుండటంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ సంవత్సరం జనవరి నుంచి జూన్ 11 వరకు దేశంలో కొవిడ్ -19 సాధారణ కేసులు ఏడు వేలకు పైగా నమోదయ్యాయి. 74 మరణాలు సంభవించాయి. ఈ కేసులు తీవ్రమైనవి కానప్పటికీ, ఆసుపత్రుల్లో వెంటిలేటర్లు, ఐసీయూ పడకలు, మందులు, ఆక్సిజన్ అందుబాటులో ఉంచుకోవాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది.కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో మరోసారి భయాందోళనలు కలుగుతుండగా, భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్) మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బలరాం భార్గవ కీలక విషయం వెల్లడించారు. కొవిడ్-19 వ్యాధిని కలిగించే సార్స్ కోవ్ 2 వైరస్ సహజ పరిణామమే కొత్త ఎక్స్ఎఫ్జి వేరియంట్ అని, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలే తప్ప ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.శంలో ఇంతవరకు 206 ఎక్స్ఎఫ్జి కేసులు నమోదయ్యాయని, వీటిలో అత్యధికంగా 89 కేసులు మహారాష్ట్రలో నమోదయినట్లు ఆయన చెప్పారు. ఎక్స్ఎఫ్జీ ఇంకా తీవ్ర రూపం దాల్చలేదని తెలిపారు. ఆర్టీ పీసీఆర్ టెస్ట్ ద్వారా ఈ కొత్త వేరియంట్‌ను గుర్తించవచ్చని డాక్టర్ భార్గవ పేర్కొన్నారు.

## నాలుగు రోజులు దంచికొట్టనున్న వానలు.. తెలంగాణకు ఐఎండీ హెచ్చరిక

ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాల పరిధిలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదయ్యే సూచనలున్నాయి.ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలలో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా గణనీయంగా తగ్గిన ఉష్ణోగ్రతలురాజధాని హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 32 డిగ్రీల సెల్సియస్, కనిష్ఠ ఉష్ణోగ్రత 23 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యే అవకాశం ఉందని, ఇది సాధారణ ఉష్ణోగ్రతల కంటే తక్కువని పేర్కొంది. ఇక, రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయని, ఈ వారం ప్రారంభంలో హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యాయని వాతావరణ నిపుణులు తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షాల తీవ్రత పెరిగే కొద్దీ ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని అంచనా వేస్తున్నారు.భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రయాణాల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, చెట్ల కింద, బలహీనమైన నిర్మాణాల వద్ద ఆశ్రయం పొందవద్దని ఐఎండీ విజ్ఞప్తి చేసింది. తీవ్రమైన వాతావరణ పరిస్థితులలో అనవసర ప్రయాణాలను పరిమితం చేసుకోవాలని కోరింది.ఈ భారీ వర్షాలు కనీసం జూన్ 15 వరకు కొనసాగుతాయని అంచనా వేస్తున్నందున, వరద ముప్పు లేదా తుఫాను సంబంధిత సంఘటనలు పెరిగే అవకాశం ఉంటే పరిస్థితిని అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. వారం రోజుల పాటు స్థానిక అధికారులు, ఐఎండీ జారీ చేసే నవీకరణలు, సలహాలను ప్రజలు అనుసరించాలని కోరారు.

## మెగా డీఎస్సీ, పెట్టుబడులతో ఉపాధి కల్పన దిశగా అడుగులు

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుట్టామని, పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ప్రైవేటు రంగంలోనూ ఉపాధి కల్పనకు పటిష్టమైన అడుగులు వేశామని చంద్రబాబు వివరించారు. రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, 55 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు పలు రైతు అనుకూల నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఈ నెలలోనే 'అన్నదాత సుఖీభవ' పథకం కింద అర్హులైన రైతులకు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో కీలకమైన ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామని సీఎం తెలిపారు. గతంలో నిలిచిపోయిన రాజధాని నిర్మాణ పనులను, పోలవరం ప్రాజెక్టు పనులను తిరిగి గాడిలో పెట్టి వేగవంతం చేశామని పేర్కొన్నారు. దీంతోపాటు, రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నమైన రైల్వే జోన్‌ను సాధించామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించామని వివరించారు.ప్రజల ఆశీర్వాద బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, ప్రజలకు ఇచ్చిన మాట

## అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానం

కూడా కొందరు మరణించి ఉండవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఇళ్లు, కార్యాలయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, మృతుల సంఖ్యను ఇప్పుడే కచ్చితంగా చెప్పడం కష్టసాధ్యమని మాలిక్ పునరుద్ఘాటించారు.ప్రమాద సమయంలో విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్ దేశస్థులు, కెనడాకు చెందిన ఒక ప్రయాణికుడు ఉన్నారు. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఇదే విమానంలో ప్రయాణిస్తూ మృత్యువాత పడ్డారు. మరోవైపు, విమానం కుప్పకూలిన ప్రదేశంలో ఉన్న బీజే మెడికల్ కళాశాల హాస్టల్‌లోని కొందరు విద్యార్థులు కూడా ఈ దుర్ఘటనలో మరణించినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# తెలంగాణలో పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారుల బదిలీలు

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎన్. శ్రీధర్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఆయనకు గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. లోకేశ్ కుమార్ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిగా, నవీన్ మిత్తల్ ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఎస్సీ అభివృద్ధిశాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధప్రకాశ్ నియమితులయ్యారు. శశాంక్ గోయల్‌ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు.హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా హరిచందన దాసరి నియమితులయ్యారు. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ స్పెషల్ సెక్రటరీ, ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ)గా రాజీవ్‌గాంధీ హనుమంతుకు బాధ్యతలు అప్పగించారు. సమాచారశాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్, ఆర్‌అండ్ఆర్ కమిషనర్‌గా కిల్లు శివకుమార్ నాయుడు నియమితులయ్యారు. సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఇ.నవీన్ నికోలస్‌ను ప్రభుత్వం నియమించింది.టి. వినయ్ కృష్ణారెడ్డి నిజామాబాద్ కలెక్టర్‌గా, సృజన మహిళాశిశుసంక్షేమశాఖ డైరెక్టర్‌గా (అదనపు బాధ్యతలు), ఎల్.శివశంకర్ వ్యవసాయ సహకార శాఖ సంయుక్త కార్యదర్శిగా (విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు) నియమితులయ్యారు. సిద్దిపేట కలెక్టర్‌గా కె.హైమావతి, సింగరేణి డైరెక్టర్‌గా పి.గౌతమ్, ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్‌గా వాసం వెంకటేశ్వర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. మత్స్యశాఖ డైరెక్టర్‌గా కె.నిఖిల, పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్‌గా (ఎండీ) వల్లూరు క్రాంతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)గా పి.ఉదయ్ కుమార్ నియమితులయ్యారు.తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శిగా ప్రియాంక ఆల, సంగారెడ్డి కలెక్టర్‌గా పి.ప్రావిణ్య, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి, ఖమ్మం కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి, హనుమకొండ కలెక్టర్‌గా స్నేహ శబరీష్, పౌరసరఫరాలశాఖ డైరెక్టర్‌గా ముజామిల్ ఖాన్ నియమితులయ్యారు.

# కాంగ్రెస్ చెప్పిన 'మార్పు' ఇదేనా?: హరీశ్ రావు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత కొంతకాలంగా పంచాయతీలకు నిధులు అందడం లేదని, దీంతో క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన ఆరోపించారు.గ్రామ పంచాయతీలకు గత 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదని హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. నిధుల కొరత కారణంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను నడిపేందుకు కూడా డీజిల్ లేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను ఉన్నతాధికారులకు అప్పగించేస్తున్నారని ఆయన పేర్కొన్నారుప్రభుత్వం మారితే మార్పు వస్తుందని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, అయితే ఇప్పుడు గ్రామాల్లోకనిపిస్తున్న ఈ దుస్థితేనా ఆ మార్పు? అని హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. "ఇది మార్పు కాదు, ఏమార్పు" అంటూ ఆయన తన పోస్టులో ఎద్దేవా చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీలకు క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మాత్రం గ్రామాలకు నిధుల కటకట ఏర్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ నిధుల కొరత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# చార్మినార్, ఫలక్‌నుమా వద్ద మెట్రో పనులకు బ్రేక్: హైకోర్టు కీలక ఆదేశాలు!

హైదరాబాద్ నగరంలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మెట్రో రైలు రెండో దశ పనులకు వారసత్వ కట్టడాల వద్ద అవరోధం ఎదురైంది. చారిత్రక చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో ఎలాంటి మెట్రో నిర్మాణ పనులు చేపట్టరాదని తెలంగాణ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అంశంపై పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశలో భాగంగా కారిడార్-6 పనులను వారసత్వ కట్టడాల పరిరక్షణకు సంబంధించి ఎలాంటి అధ్యయనం చేపట్టకుండానే ప్రారంభిస్తున్నారని యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, మెట్రో రెండో దశ పనుల వల్ల చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్‌తో పాటు పురానీ హవేలి, దారుల్‌షిఫా మసీద్, మొగల్‌పురా టూంబ్ వంటి అనేక చారిత్రక కట్టడాల భద్రతకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వారసత్వ కట్టడాలపై పడే ప్రభావంపై సమగ్రమైన అధ్యయనం నిర్వహించకుండా పనులు చేపట్టడం సరికాదని ఆయన వాదించారు. హెరిటేజ్ పరిరక్షణ నిపుణులు, పట్టణ ప్రణాళికా విభాగం నిపుణులు, పర్యావరణవేత్తలు, స్థానిక ప్రజల ప్రతినిధులతో కూడిన స్వతంత్ర కమిటీ ద్వారా అధ్యయనం చేయించాలని కోరారు.తెలంగాణ వారసత్వ కట్టడాల పరిరక్షణ చట్టం, కేంద్ర పురావస్తు శాఖ చట్టంలోని నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు పొందిన తర్వాతే పనులు కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ అభ్యర్థించారు. అప్పటివరకు చారిత్రక కట్టడాల సమీపంలో మెట్రో రైలు పనులను నిలిపివేయాలని కోరారు.ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ, ఈ అంశంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి మూడు వారాల సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది. తదుపరి విచారణ జరిగే వరకు చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో మెట్రోకు సంబంధించిన ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టరాదని స్పష్టం చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# తెలంగాణలో పునఃప్రారంభం కానున్న ప్రభుత్వ సినీ అవార్డులు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించనున్న గద్దర్ సినిమా అవార్డుల కార్యక్రమం ఈ నెల 14వ తేదీన హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ అవార్డుల ప్రధాన ప్రత్యేకత ఏమిటంటే, ఉత్తమ చిత్రంగా ఎంపికైన ప్రతి సినిమాకు సంబంధించి 4 అవార్డులు ఇవ్వనున్నారు. ఆ సినిమా హీరో, హీరోయిన్, దర్శకుడు, నిర్మాత... ఇలా నలుగురు కీలక వ్యక్తులకు పురస్కారాలు అందజేయనున్నారు. ఈ ఆసక్తికరమైన వివరాలను తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.హైదరాబాద్‌లో జరిగిన ఈ మీడియా సమావేశంలో దిల్ రాజు మాట్లాడుతూ, అహ్మదాబాద్‌లో జరిగిన దురదృష్టకర విమాన ప్రమాద ఘటన కారణంగా రాష్ట్ర మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నారని తెలిపారు. ఆ విషాద ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం గద్దర్ అవార్డుల కార్యక్రమ వివరాలను ఆయన కూలంకషంగా వివరించారు.సుమారు 14 సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం సినిమా అవార్డుల కార్యక్రమాన్ని పునఃప్రారంభిస్తోంది. దీనిని విజయవంతం చేయాల్సిన పూర్తి బాధ్యత ఎఫ్‌డీసీతో పాటు యావత్ సినీ పరిశ్రమపై ఉంది" అని దిల్ రాజు అన్నారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో విడుదలైన చిత్రాలకు ఈ పురస్కారాలు అందించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఏడాదికి మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి, ఆయా చిత్రాల హీరో, హీరోయిన్, దర్శకుడు, నిర్మాతలకు అవార్డులు ప్రదానం చేస్తామని తెలిపారు. "ఒక ఉత్తమ చిత్రానికి సంబంధించి ఇలా నలుగురు ముఖ్యమైన వారికి పురస్కారాలు ఇవ్వడం బహుశా ఇదే తొలిసారి కావచ్చు" అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ నెల 14వ తేదీ (శుక్రవారం) సాయంత్రం 6 గంటలకు హైటెక్స్‌లో అవార్డుల ప్రదానోత్సవం వైభవంగా ప్రారంభమవుతుందని దిల్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమాచార పౌరసంబంధాల శాఖ (ఐ అండ్ పీఆర్) ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని చెప్పారు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సినీ అభిమానులు, ప్రేక్షకులు ఈ వేడుకను వీక్షించే అవకాశం ఉంటుందని చెప్పారు. సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, కళాకారులు, సాంకేతిక నిపుణులు, మరియు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ చారిత్రాత్మక వేడుకను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆదిలాబాద్ జిల్లాలో వర్ష బీభత్సం

ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల కారణంగా వివిధ ప్రాంతాల్లో పిడుగులు పడి ఆరుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. మరో 13 మంది గాయపడ్డారు. పొలం పనుల్లో నిమగ్నమైన రైతులు పిడుగుపాటుకు గురికావడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.గాదిగూడ మండలం పిప్పిరి గ్రామంలో మొక్కజొన్న విత్తనాలు వేస్తున్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ కూలీలతో కలిసి మొత్తం 14 మంది పొలంలో ఉండగా, ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం మొదలైంది. వర్షం నుంచి తలదాచుకునేందుకు సమీపంలోని ఒక తాత్కాలిక గుడిసెలోకి వారు వెళ్లారు.అదే సమయంలో ఆ గుడిసెపై పిడుగు పడటంతో పెందూర్ మాదర్రావు (45), సంజన (22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మరో 10 మందిని వెంటనే సమీపంలోని ఝరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.బేల మండలంలోనూ మరో ప్రమాదం సంభవించింది. మండలంలోని వేర్వేరు గ్రామాల్లో పిడుగుపాటుకు ఇద్దరు మహిళా రైతులు మృతి చెందారు. సాంగిడి గ్రామంలో పొలం పనుల్లో ఉన్న నందిని (30) అనే మహిళపై పిడుగు పడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అలాగే, సోన్కాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీత (35) కూడా పిడుగుపాటుకు గురై ప్రాణాలు విడిచింది. ఉదయం పొలం పనులకు వెళ్లిన వారు విగతజీవులుగా మారడంతో వారి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ఉట్నూర్ మండలం కుమ్మరితాండలోనూ పిడుగు భయాందోళనలు సృష్టించింది. వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు, అటుగా వెళ్తున్న సుమారు 15 మంది బాటసారులు వర్షం రావడంతో సమీపంలోని పశువుల పాకలో తలదాచుకున్నారు. ఆ సమయంలో పాకపై పిడుగు పడటంతో కుమ్మరితాండకు చెందిన ఒకే కుటుంబ సభ్యులైన టోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30) గాయపడ్డారు. వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తాంసీ మండలం బండలానాగాపూర్‌లోని రామాలయంపై కూడా పిడుగు పడింది. ఈ ఘటనలో ఆలయ గోపురం పైభాగం స్వల్పంగా ధ్వంసమైంది. అకాల వర్షాలు, పిడుగుపాట్ల ఘటనలతో జిల్లా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# ఘోర విమాన ప్రమాదం... గుజరాత్ సీఎంకు అమిత్ షా ఫోన్

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ మధ్యాహ్నం పెను విషాదం చోటుచేసుకుంది. 242 మంది ప్రయాణికులతో లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన క్షణాల వ్యవధిలోనే కుప్పకూలింది. ఈ ఘటన దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. జనావాసాల మధ్య విమానం కూలిపోయింది. విమానం కూలిన వెంటనే ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ అలుముకుంది. కిలోమీటర్ల దూరం వరకు ఈ పొగలు కనిపించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, ఇతర సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి.ఈ విమాన ప్రమాద ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంటనే గుజరాత్ ముఖ్యమంత్రి, రాష్ట్ర హోంమంత్రి, పోలీస్ కమిషనర్‌లతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బాధితులకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన పూర్తి సహాయం అందిస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు.

# డిండి మండల కేంద్రము లో ఘనంగా ఏరువాక పౌర్ణమి ఉత్సవాలు

డిండి జూన్ 12 నిజంచెపుతాం :తొలకరి చినుకులు పడి భూమి మెత్తబడిన తర్వాత వ్యవసాయ పనులు గో ప్రారంభించడానికి రైతులు జరుపుకునే పండుగ ఏరువాక పౌర్ణమి. ఇట్టి పండుగని డిండి పట్టణంలో గ్రామ రైతులు మొట్ట మొదటి సారిగా రైతు నేస్తం-డిండి వారి ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా రైతులు పశువులను పూల దండలతో అలంకరించి కాడి, నాగలి పూజ చేసి భూమి పూజ నిర్వహించిన అనంతరం డిండి గ్రామ పుర విధుల గుండా ఎడ్ల బండ్లతో డప్పులు, మేళా తాళాలతో ఊరేగింపు నిర్వహించడం జరిగింది తదనంతరం గ్రామ పురోహితులతో స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ధరణి పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్థానిక రైతులను సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రైతు నేస్తం సభ్యులు భయ్యా మల్లయ్య యాదవ్, గౌడుగు తిరుపతయ్య, దుబ్బ రాకేష్ రెడ్డి,గౌడుగు రాజు, మాద్గుల సైదులు, గుడి మల్లయ్య,గౌడుగు రాజు, ప్రవీణ్ రెడ్డి గుర్రంసురేష్, నల్లగంతుల రవి, సాయిబాబ బలమూరి కామోజు వెంకటేష్, మూడవత్ కిషన్, మూడవత్ పర్వతాలు మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు







# ప్రజలకు అండగా సిపిఐ ప్రజాపోరాటలే ఊపిరి ప్రాణం

**- సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి**

డిండిజూన్12, నిజంచెపుతాం :ప్రజా పోరాటాలు ఊపిరిగా , పోరాటాలే ప్రాణంగా ప్రజలకు అండగా సిపిఐ జెండా నిలబడి పోరాడుతుందని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూ%శీ% బుచ్చిరెడ్డి అన్నారు.డిండి మండల పరిధి శేషాయికుంట గ్రామంలో తేదీ.11.06.2025 న. సిపిఐ గ్రామ శాఖ మహాసభ లకు ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకో పోతున్న ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించింది, సిపిఐ పార్టీ అన్నారు. సిపిఐ పార్టీకి రాష్ట్రం లో సీట్లు లేకున్న, ఆనాటి నుంచి నేటి వరకు ,దున్నే వాడికి భూమి కావాలి, నిరుపేదలకు ఇల్లు కావాలి, ప్రజా వ్యతిరేక విధానాల మీద పోరాటాలు చేస్తూ ,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది అమరవీరులను త్యాగాలతో పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి సిపిఐ కే ఉందన్నారు. రాబోయే రోజులలో స్థానిక ఎన్నికలలో మనకు అనుకూలంగా ఉన్నటువంటి స్థానాలలో పోటీ చేయాలని ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్, వార్డ్ మెంబర్లకు, పోటీ చేసి,మండలంలో మన సత్తాను చాటాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాద న్నీ ప్రోత్సహిస్తూ పెట్టుబడుదారుల కొమ్ము కాస్తుంది అన్నారు.నిత్యవసర వస్తువుల ధరలను రోజురోజుకు ఆకాశాన్ని అందుతున్నాయని, తక్షణమే ఆ ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉ న్నట్టు చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ మండల15వ మహాసభలను సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ %వీణ% మైనోదిన్ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి .నూనె వెంకటేశ్వర్లు మండల కౌన్సిల్ సభ్యులు వంకేశ్వరం చక్రి ,వరికుప్పల చంద్రయ్య ,శాఖ కార్యదర్శి ఓర్సు తిరుపతయ్య ,బోసు లచ్చయ్య, వరికుప్పల అంజయ్య , నారయ్య ,కృష్ణయ్య, బోసు ఈదమయ్య, నాగరాజు, బాలిది ,బక్కమ్మ, శంకరయ్య, పార్వతమ్మ ,కనకయ్య ,తదిరులు పాల్గొన్నారు .

# ఘనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**- ఎమ్మెల్యే సామేలు కలిసి ఆశీస్సులు పొందిన చింతకుంట్ల వెంకన్న**

తుంగతుర్తి, జూన్ 12 నిజం చెపుతాంతుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తన జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంలో ఆయనను కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, కలకోట్ల మల్లేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,



పాల్వాయి నాగరాజు, తడకమల్ల పరశురాం తదితరులు శాలువాతో సన్మానించి వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అసంపూర్ణంగా నిర్మాణమైన రామన్నపేట స్మశాన వాటిక

**-పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు**

**-నకిరేకంటి నరసింహ**



రామన్నపేట జూన్ 12 (నిజం చెపుతాం) రామన్నపేట పట్టణ కేంద్రంలో ఉన్న స్మశాన వాటిక నిర్మాణం పేరుతో ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్లు చేతులు కలుపుకొని తూతూ మంత్రంగా నిర్మాణం చేసి చేతులు దులుపుకున్నారని నకిరేకంటి నరసింహ మంగళవారం పత్రికా ప్రకటనలో ఆరోపించారు. స్మశాన వాటిక వద్ద దహన సంస్కారాలు అయిన తర్వాత స్నానం చేయడానికి నీళ్లు లేక నీటి పైపులు చెడిపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం పట్టణంలో లక్షలాది రూపాయలు వెచ్చించి వైకుంఠ ధామాలను ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలను కల్పించిన తరుణంలో రామన్నపేట పట్టణ కేంద్రంలో వైకుంఠధామాలను అసంపూర్ణంగా ఉన్నా పట్టించుకునే నాధుడే లేడు. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా



పట్టించుకునే బాధ్యత అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఉన్నా కానీ అసంపూర్తిగా ఉన్న వైకుంఠధామం నిర్మాణ విషయంలో అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గాని ఎందుకు సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఉందని పలువురు ప్రజలు బహిరంగ విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కనీసం పట్టణ కేంద్రంలో ఉన్న స్మశాన వాటికలో నీళ్లు లేక స్నానం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని శుభ్రంగా లేని పరిస్థితి దాపరించిందని ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ప్రజల ఇబ్బందులు తొలగించాలని ఆయన కోరారు.

# డిండి మండల కేంద్రంలో నల్ల బెల్లం, పట్టిక పట్టివేత...

డిండి జూన్ 12 నిజంచెపుతాం : డిండి మండల కేంద్రంలోని చౌరస్తా యందు తేదీ 12-06-25 గురువారం రోజున ఉదయం 9 గంటలకు పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎ. పి 22 స్ 3130 నంబర్ గల ఆటోను ఆపి చెక్ చేయగా అందులో సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం 14 బస్తాలు (ఒక బస్తా 30 కేజీలు మొత్తం 420 కేజీలు) మరియు రెండు బస్తాల పట్టిక (ఒక బస్తా 50 కేజీలు మొత్తం 100 కేజీలు) లను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని అట్టి ఆటో డ్రైవర్ అయినా సభావట్ సురేందర్ సిబి తండా వాస్తవ్యుడైన (ఉప్పునుంతల మండలం) పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజు ఒక ప్రకటన




లో తెలిపారు

# కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూర్(ఎం) జూన్ 12 (నిజం చెపుతాం) పల్లెపహాడ్ గ్రామం ముత్తినేని ఎల్లమ్మ మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గ్రామ శాఖ కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య,మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశురాములు,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, సుంకరి అంజయ్య, కొత్తపల్లి నరసయ్య, మాజీ వార్డ్ మెంబర్ వడ్డబోయిన సుధాకర్, ఆత్మకూరు మండలం %తీంజ% సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆకుల వెంకయ్య,సుబ్బురు కనకయ్య, లక్కర్స్ శంకరయ్య, లక్కర్స్ సత్యనారాయణ, సుంకర రామచంద్రు,



కొత్తపెల్లి కృష్ణమూర్తి, సుబ్బురు శ్రీను, కొత్తపెల్లి అశోక్, అల్లం చెట్టి రామచంద్ర గజ్జెల్లి జానీ, గజ్జెల్లి కుమార్, నిరూట్ల నరేష్,కొత్తపెల్లి చంద్రయ్య, కొత్తపెల్లి యాదగిరి, జంపాల మచ్చగిరి సుంకరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కలను నిజం చేసిన బీర్ల

**- సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు.**

**- బీర్ల ఐలయ్య కు ధన్యవాదములు తెలిపిన బీదలు.**

ఆలేరు జూన్ 12 (నిజం చెపుతాం)తెలంగాణ ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆలేరు నియోజకవర్గానికి 4000 ఇండ్లను తెచ్చి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చినందుకు ఆలేరు ప్రజలు బీర్ల ఐలన్నకు సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నారు.ఇందిరమ్మ ఇళ్లకు గురువారం నాడు ముగ్గు పోయడం జరిగింది.ఆలేరుకాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.ఎజాస్ ఆధ్వర్యంలో 4వ వార్డులో ఎండి మతిన్,8వ వార్డు దేవసాని మాధవి,ఎలగందుల పావని,9వ వార్డులో పిండం మమత,ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో హౌసింగ్ డిఈ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,వార్డ్



ఆఫీసర్స్,నాయకులు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి,పాము అనిత,ఎగ్గిడి శ్రీశైలం,మల్లెల శ్రీకాంత్,జట్ట సిద్ధులు,కాసుల భాస్కర్,ఎండీ.సలీం,విద్యాసాగర్,ఉదయ్,కొన్న మల్లేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 11వ వార్డు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కాస్తల శ్రవణ్ జన్మదిన వేడుకలు

హుజూర్ నగర్ జూన్ 12 నిజం చెపుతాం న్యూస్ కీర్తిశేషులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కాస్తాల శ్రావణ్ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తన్నీరు మల్లికార్జున రావు గారు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా శ్రవణ్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ శ్రవణ్ కుమార్ ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కెప్టెన్ నలమాధ ఉత్తం కుమార్ రెడ్డి గాని కాంగ్రెస్ పార్టీ గాని వారి కుటుంబాన్ని ఎల్లవేళలా కాపాడుకుంటుందని ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు అన్నారు ఈ కార్యక్రమంలో కాస్తాల దిల్ ఐ ఎన్ టి యు సి నాయకులు మేళ్లచెరువు ముక్కంటి 14వ వార్డు ఇన్చార్జ్ పట్టణ ఉపాధ్యక్షులు కోలపూడి యోహాను మూడో వార్డు ఇంచార్జ్ గంజి శివ గొట్టముక్కుల రాములు మాజీ జెడ్పిటిసి కాస్తాల సైదులు కందుకూరి రాము అల్లిపురం మాజీ సర్పంచ్ శ్రవణ్ కిరణ్ గారు



సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తూరు క్రాంతి కుమార్ గారు మరియు నాయకులు అభిమానులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# వేపల సింగారం గ్రామంలో క్షయ నిర్ధారణ పరీక్ష శిబిరం

హుజూర్నగర్ మండలం జూన్ 12 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలంలో వేపల సింగారం గ్రామంలో క్షయ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగినది ఈ సందర్భంగా లింగగిరి పిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్న రాత్రివేళ జ్వరం బరువు తగ్గటం కళ్ళల్లో రక్త జీరలు కనపడినట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని కోరినారు క్షయనిర్ధారణ అయినట్లయితే రోగికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని ఉన్నారుఒక క్షయ రోగి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే సంవత్సరానికి ఆ ప్రాంతంలో 12 నుంచి 15 మందికి క్షయవ్యాధి వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు సమీప ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో



సిహెచ్ఓ పద్మ పి హెచ్ ఎన్ నూర్జహాన్ బేగం ఎల్ టి రమేష్ ఇందిరాల రామకృష్ణ వద్దగిరి శ్రీనివాస్ స్వరూప మరియు సింగర్ ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# పాఠశాలలు పున ప్రారంభం..

హుజూర్నగర్ మండలం జూన్ 12 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలంలో కర్కాల గూడెం గ్రామంలో ఆనందోత్సవాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్కలగూడెంలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైంది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సభ ద్వారా పాఠశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులు ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ సంరక్షణ గురించి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతిపద్మ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అట్టిఅంశాల గురించి వివరించినాడు నూతనంగా వచ్చిన విద్యార్థులకు అడ్మిషన్ ఇచ్చారు నూతన పాఠ్య పుస్తకాలు యూనిఫారాలు నోటుబుక్సులు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ నాగమోహన్ నరేష్ ఆర్



శ్రీనివాస్ మైసయ్య రామినేని వీరస్వామి వీరయ్యలుపాల్గొన్నారు

# రాజన్న ఆలయ 15 రోజుల హుండీ ఆదాయం 86,85,307 రూపాయలు

**- బంగారం: 83 గ్రాములు**

**-వెండి: 05 కిలోల 500 గ్రాములు**

వేములవాడ,జూన్ 12,(నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి వినోద్, ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డు

## వీడ్కోలు..సన్మాన కార్యక్రమం



రామగుండం ఆర్ సి జూన్ 12, (నిజం న్యూస్) బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం..తేది:12 జూన్ 25 గురువారం రోజున, ఉదయం:7:15.ని.లకు దర్శకాలంగా..ఓసిపి-5 లో విధులు నిర్వహించిన,వెల్ఫేర్ ఆఫీసర్ ఫిరోజ్ ఖాన్ ఆర్ జి-1 జి.ఎం ఆఫీస్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా..వారిని ఐ ఎన్ టి యు సి ఓసిపి -5 పిట్ కమిటీ తరపున సన్మానించడం జరిగినది.అలాగే నూతనంగా ఓసిపి 5 వెల్ఫేర్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన,వెల్ఫేర్ ఆఫీసర్ దాసరి నాగరాజుని సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో..ఐ ఎన్ టి యు సి ఆర్ జి 1 వైస్ ప్రెసిడెంట్ సదానందం,సెంట్రల్ కమిటీ మెంబర్లు గంద్ర దామోదర్ రావు,జనగామ శ్రీనివాస్ గౌడ్,మంద రమేష్ ,సాగర్, కందికట్ల సమ్మయ్య ,చిందం శ్రీనివాస్,ఫిట్ సెక్రటరీ ఎల్ ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రటరీ తాటికొండ అంజయ్య,సోషల్ మీడియా ఇంచార్జ్ కుసనపల్లి శంకర్,బద్రి శంకర్,ఏ కృష్ణ, సంపత్,మామిడి కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జైబాపు,జైభీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో

**- పాల్గొన్న అంతర్గాం మండల ఇంచార్జ్,44వ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముస్తఫా**



రామగుండం జూన్ 12 (నిజం న్యూస్)మహాత్మా గాంధీ ఎాంంసాత్యాన్ని, డా.బీ.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా "జై బాపు,జై..భీమ్.. జై సంవిధాన్ అభియాన్" ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అంతర్గాం మండల ప్రచార ఇంచార్జ్,44వ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముస్తఫా అన్నారు. రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఈ రోజు గోలివాడ గ్రామంలో..జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంను ఇంటింటా పాదయాత్రగా చేపట్టారు. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి స్వతంత్ర పోరాటంలో పార్టీ చేసిన సేవలు,స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని,అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత 70 ఏళ్లలో..దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తే నేడు కేంద్రంలోని,బీజేపీ ప్రభుత్వంలో తిరోగమనంలో పయనిస్తు రాజ్యాంగాన్ని మార్చేందుకు, ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ.. వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ అంతర్గాం మండల అధ్యక్షుడు హనుమాన్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్,రెండు మండలాలు కోఆర్డినేటర్ గాదె సుధాకర్,అంతర్గాం కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్,గజ్జెల నాగరాజు,కాంపెల్లి సంతోష్,బొడ్డు లింగమూర్తి,గొర్రె చందు,పానుగంటి సత్యం,జైపాల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షం - నేతాజీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్, ఘటన స్థలానికి వెంటనే చేరుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**- భారీ వర్షంలో తడుస్తూనే పరిస్థితి సమీక్షిస్తూ ట్రాఫిక్ ను నియంత్రించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

జడ్చర్ల మే 12, (నిజం చెప్తాం)వర్షపు నీటికి రోడ్లపై వరద %-% డ్రైనేజీ సమస్యలపై చర్యలు తీసుకుంటాం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిఈరోజు జడ్చర్లలో కురిసిన భారీ వర్షం కారణంగా, జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ చౌరస్తా వైపు వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు చేరింది. ఈ కారణంగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ అనిరుధ్ రెడ్డి తక్షణమే ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.మున్సిపల్ కమిషనర్కు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ఎమ్మెల్యే , వరద నీటిని రహదారికి పక్కకు మళ్లించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాక, ట్రాఫిక్ నియంత్రణలో స్వయంగా పాల్గొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత ప్రభుత్వ హయాంలో నల్లకుంట చెరువుకు నీరు చేరే ప్రధాన కాల్వలను పూడ్చి వేయడంతో పాటు, పట్టణ డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యంగా నిర్మాణించిన ఫలితంగా ప్రతి వర్షంలో జడ్చర్లలో ఈ సమస్యలు తలెత్తుతున్నాయి" అని విమర్శించారు. ఇలా ఉండకూడదనే ఉద్దేశంతో, తాను ఎమ్మెల్యే అయ్యాక పట్టణంలో వర్షపు నీరు నిలకడ లేకుండా సజావుగా వెళ్లిపోడానికి అవసరమైన స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మించేందుకు రూ.14 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. దీనికి సంబంధించి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.

# మేడారం జాతరకు బస్ డిపో, నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయాలి

**- మారుమూల గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం.మంత్రి సీతక్క**





ఏటూరునాగారం(ములుగు) జూన్12 నిజం చెప్తాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మారుమూల గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ లతో కలిసి నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్ డిపో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరు నాగారంలో బస్ డిపో, 50 లక్షలతో మంగపేట మండలంలో చిన్న నూతన బస్టాండ్ నిర్మాణం, నూతన కలెక్టరేట్ వచ్చే వారి సౌకర్యార్థం ములుగు గట్టమ్మ ప్రాంతంలో బస్సు స్టాండ్ మంజూరు చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు త్వరలోనే బస్సులు మంజూరు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రవాణా వ్యవస్థ సరిగా లేకపోవడంతోనేక ప్రాంతం మారుమూల ప్రాంతంగా ఉంటుందని , ఏ ప్రాంతాలకైతే ప్రధాన వ్యవస్థ మెరుగుగా ఉంటుందో ఆ ప్రాంతాలు త్వరగా అభివృద్ధి చెందుతాయని , ములుగు ప్రాంతంలో నేషనల్ హైవే అందుబాటులోకి రావడం అభివృద్ధిగా మారుమూల ప్రాంతాలకు కూడా రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా ములుగు జిల్లా అతివేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రత్యేకంగా నేషనల్ హైవే కోసం 400 కోట్ల రూపాయలతో పసర సమీప నుంచి ఛత్తీస్ ఘడ్ బార్డర్ టేకులగూడెం వరకు మంజూరు అయి ఉందని త్వరలోనే పూర్తిస్థాయిలో నేషనల్ హైవే అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ములుగు జిల్లా కేంద్రానికి సుమారు 30 - 40 కిలోమీటర్ల దూరంలో బస్సు డిపోలు ఉన్నాయని ఏటూరు నాగారంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా ములుగుతో పాటు ఏటూరు నాగారం చుట్టుపక్కల గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. మంజూరు అయిన బస్ డిపో, నూతన బస్టాండ్ నిర్మాణం మేడారం జాతర వరకు సిద్ధం చేయాలని , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా ఘనంగా ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తద్వారా ప్రజల గుండెల్లో అధికారులు ప్రభుత్వం చేసిన మంచి పనులు చిరకాలం గుర్తు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, రీజినల్ మేనేజర్ వరంగల్ విజయ భాను, డిప్యూటీ ఆర్ ఎం ఓ భాను కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్ అర్పిత, మండల ప్రత్యేక అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెదగాలి

**- మంత్రి సీతక్క**





ఏటూరునాగారం(ములుగు) జూన్12 నిజం చెప్తాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల భవనంలో నూతన విద్యా సంవత్సరాన్నిపురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫామ్ లను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఈ నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలు పున ప్రారంభ కాగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫాములను అందించడం గొప్ప విషయమని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యపై దృష్టిపై సారించారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్‌లను కుట్టించడానికి మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని వివరించారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు ఇప్పటికే 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు మరో 150 కంప్యూటర్లు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషిచేయాలనిఉపాధ్యాయులు సైతం పాఠశాలల్లో విద్యార్థి తరహాలో కొనసాగుతూ నాణ్యమైన విద్యను అందించేందు కృషి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో మెదిగినప్పుడే విద్యార్థిని, విద్యార్థులు మంచి పౌరులుగా ఎదుగుతారని సూచించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించడంతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని,పిల్లలు ఆరోగ్యకరంగా ఉండేందుకు వారికి పోషక ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ




రామగుండం జూన్ 12 (నిజం న్యూస్) భవిష్యత్తు పోరాటాల రూపకల్పన కోసమే మహాసభలు..జయప్రదం చేయాలని, టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు.. తోకల రమేష్,ఈసంపల్లి రాజేందర్ పిలుపు.తేదీ:12 జూన్ 2025 నాడు శివ కాలనీలో..టి యు సి ఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఈ సమావేశంలో.. టి యు సి ఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ)రాష్ట్ర ప్రథమమహాసభ జూన్ 21,22 తేదీలో.. నిజామాబాదులో జరుగుతున్నాయి. ఈ సభలను జయప్రదం చేయాలని,టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్,కార్యదర్శి ఈసంపెల్లి రాజేందర్, పిలుపునిచ్చారు.రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం%శ%, టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడి తోకల రమేష్,కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన,చెందుతున్న దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ,వారికి పనికి తగ్గ వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నాయి.కానీ మనదేశంలో కార్మికుల శ్రమకు గుర్తింపు లేకపోగా అడుగడుగునా అవమానాలే.శ్రమకు తగ్గ ఫలితం అటుంచి,కనీస వేతనాల ఊసు కూడా లేదు. ముఖ్యంగా గత 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు మరింత దిగజారాయి.బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నది. కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకోలేదు.పైగా వున్న ఉద్యోగాలను తొలగిస్తున్నది.ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నది. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రతను దూరం చేస్తున్నది.కార్మికుల హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నది. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించివేస్తున్నది. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నది.అందులో భాగంగానే దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తెచ్చి అమలు చేయాలని చూస్తున్నది.కార్మికుల 8 గంటల పని విధానం రద్దుచేసి,12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చి,కార్మికులతో వెట్టిచాకిరి చేయించే కుట్రలు చేస్తున్నది. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యథేచ్చగా అమలు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత కేసీఆర్ ప్రభుత్వం,ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటు ఇటుగా కేంద్ర ప్రభుత్వ వైఖరినే అవలంబిస్తున్నాయి. కార్మికుల శ్రేయస్సును పట్టించుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మికవర్గం పైనే ఉన్నది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో,ముఖ్యంగా మన జిల్లాలో సింగరేణి, ఎన్ టి పి సి,ఆర్ ఎఫ్ సి ఎల్ మున్సిపల్, గ్రామపంచాయతీ కేజీబీవీ,మోడల్ స్కూల్,మిషన్ భగీరథ, భవన నిర్మాణ,ఆటో %c% మోటార్,ఇతర రంగాలు కార్మికులు ఎదుర్కొంటున్న,అనేక సమస్యల పరిష్కారం కోసం,వేతనాల పెంపు, ఉద్యోగ ఆరోగ్య భద్రత కోసం కార్మిక వర్గం రాజీలేని పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో..టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు పుల్లూరి నాగభూషణం,గొల్లపల్లి చంద్రయ్య,ఆడెపు శంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కలువలరాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు తప్పిన ప్రమాదం



జడ్చర్ల మే 12, (నిజం చెప్తాం) మున్సిపాలిటీ లోని 20వ వార్డు సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ లో నివాసం ఉంటున్న సారమ్మ ఇల్లు గురువారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది ఇల్లు కూలిపోయే సమయంలో అందులోని ఉన్న మహిళ పిల్లలు బయటకు రావడంతో భారీ ప్రమాదం తప్పింది ప్రభుత్వ అధికారులు ఎమ్మెల్యే స్పందించి ఆదుకోవాలని బాధితురాలు కోరుతున్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఈ నెలలో జూన్ 12 ఈరోజు నుండి పాఠశాలలు ప్రారంభం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ**

ఏటూరు నాగారం జూన్ 13 : (నిజం చెప్పుతాం)భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ(%ంటఱ% )ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగినది ఈ సమావేశానికి అధ్యక్షత బాలిశ్వర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈరోజు 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి పాఠశాలలు అన్ని పరిశు భ్రంగా ఉండాలని ఏవేవి రూములలో ఫ్యాన్, ట్యూబ్ లైట్లు కాంపౌండ్ వాల్ లేని పాఠశాలల్లో అధికారులు పాఠశాలపై దృష్టి పెట్టి విద్యార్థులకు ఇబ్బందికరంగా లేకుండా చేయాలని అదే విధంగా సమయానికి పుస్తకాలు , నోట్ పుస్తకాలు యూనిఫామ్, కూర్చునే బెంచీలు త్రాగునీరు, టిఫిన్ , మధ్యాహ్న భోజనం గుడ్డు, పాలు అన్ని పౌష్టిక ఆహారం కల్పించాలని వారు అన్నారు అదేవిధంగా విద్యార్థులకు బస్ పాస్ బస్సుని ఏర్పాటు, మరుగుదొడ్ల రిపేర్లు కూడా చేయించే విధంగా ఇవన్నీ సౌకర్యాలు లేకపోతే వర్షాకాలంలో వర్షాలు పడి విద్యార్థులకు హాస్టల్లో గజ్జి ,తామర,




ఎలర్జీ స్కిన్ ఇన్ఫెక్షన్ లాంటివి చూపుతాయని అ విధంగా పేద మధ్య తరగతి విద్యార్థులకు ఇబ్బందిగా లేకుండా చదువుతున్న పాఠశాలలో సమయపాలన బట్టి ఉపాధ్యాయులు వెళ్లి సబ్జెక్టు బోధన అందించాలని అన్ని సౌకర్యాలు ప్రభుత్వం అధికారులు చేకూర్చాలని వారు అన్నారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఏకమై ఆందోళన పోరాటాలు చేస్తావని హెచ్చరించారు .

# పూజారుల అతిథి గృహ సముదాయ..

**- భవనం ను ప్రారంభించిన మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు) జూన్12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం లో ఒక కోటి 98 లక్షల తో నిర్మించినశ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారంపూజారుల అతిథి గృహ సముదాయ భవనం ను గురువారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు.అంతకుముందు మంత్రి సీతక్క శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ మేడారం యం. వీరస్వమి, ఓ ఎస్ డి రవీందర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, పరిశీలకులు ఎన్ కవిత,



పూజార్లు, మునీందర్, మహేశ్,నితిన్,కిష్టయ్య,కాకా వెంకటేశ్వర్లు,కాకా కిరణ్, కాక సారయ్య, దెబ్బకట్ల గోవర్ధన్, బోజా రావు, క్రాంతి సూపర్డెంట్ మరియు దేవస్థాన సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యాంలో పేదలకు న్యాయం జరుగుతుంది ..

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్లి**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ జూన్ 12(నిజం న్యూస్)ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందని చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు..కాంగ్రెస్ తోనే పేదింటి కళ సాకారమవుతుందని అన్నారు...మండలంలోని లింగగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు..ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గురువారం రోజు లింగ గిరి మాధారపు రాము సదయ్య నరేష్ యాకయ్య ప్రేమ్ కుమార్ ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్ళ నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో



బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్ గ్రామ అధ్యక్షులు చిందం కుమార్ వట్టే తిరుపతి రెడ్డి మాజీ సర్పంచ్ లు మాధారపు భాస్కర్ గణేష్ యువ నాయకులు మాధరపు చరణ్ వట్టే శ్రీనివాస్ రెడ్డి కర్నాకర్ రెడ్డి కరుణాకర్ సుదర్శన్ రెడ్డి వెంకన్న ప్రభాకర్ సోమయ్య కొమ్మాలు చీకటి రాజు రవి కిరణ్ రెడ్డి వెంకన్న యాకంబరం నరేష్ సుధాకర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పదో వార్డులో బడిబాట కార్యక్రమం

జడ్చర్ల మే12, (నిజం చెపుతాం)మండలంలోని పదో వార్డు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు మండల విద్యాధికారి మంజుల మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ బడి బాట కార్యక్రమం%శ్రీశీ% మండలంలో ఉన్న పాఠశాల విద్యార్థుల అందరికీ పాఠశాల ప్రారంభం రోజు విద్యార్థులకు నోట్ బుక్స్ యూనిఫామ్స్ అందిస్తున్నామని ఇది గొప్ప కార్యక్రమం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పత నరసింహులు వైస్ చైర్మన్ పాలాది సాధికారామ్మోహన్ పదో వార్డు కౌన్సిలర్ కుమ్మరి రాజు కౌన్సిలర్ చైతన్య చవాన్ కౌన్సిలర్ రమేష్ కాంగ్రెస్ నాయకులు నిత్యానందం అశోక్ కుమార్ యాదవ్ బుక్కా




వెంకటేశం మెప్మా సభ్యులు అంగన్వాడీ సభ్యులు పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కావేరమ్మపేట జడ్.పి.హెచ్.ఎస్ లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు పంపిణీ

జడ్చర్ల మే 12, (నిజం చెపుతాం) బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేట ప్రభుత్వ పాఠశాల (జడ్.పి.హెచ్.ఎస్) లో నేడు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్‌లు మరియు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని స్వయంగా విద్యార్థులకు పాఠ్య సామాగ్రి అందజేశారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ పంపిణీ చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు ఉత్తమంగా చదివి సమాజంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మంజుల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి




అల్వాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు వైస్ చైర్మన్ పాలాది సారికా రామ్మోహన్ కాంగ్రెస్ నాయకులు నిత్యానందం అశోక్ కుమార్ యాదవ్ బుక్కా వెంకటేశం పాఠశాల విద్యార్థులు తల

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం





**- మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు) జూన్12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళల పేరునే అన్ని పథకాలను మంజూరు చేస్తున్నదని, నేడు ఇందిరమ్మ ఇళ్ళను సైతం మహిళల పేరునే మంజూరు చేస్తున్నామనిరాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం ఐ టి డి ఏ గిరిజన భవనంలో ఏటూరు నాగారం, ఎస్ ఎస్ తాడ్వాయి, కన్నాయి గూడెం, మంగపేట మండలాల్లోని నిరుపేదలకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి శివం ఉ పాధ్యాయ, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసిఇందిరమ్మ గృహాల నిర్మాణ కోసం మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 5 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడమే కాకుండా సంబంధిత మంత్రి మరో వెయ్యి ఇండ్ల మంజూరు కి అనుమతిచ్చారని, మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆశించారు. గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత ప్రభుత్వం సంవత్సరానికి వెయ్యి ఇండ్లను కూడా మంజూరు చేయలేదని, నేటి ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సరానికి 3500 ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, రుణాలు పొందుతున్న మహిళలు పలు వ్యాపారాలలో ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# గాలి దుమారానికి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించండి..

రామగుండం జూన్ 12, (నిజం న్యూస్) మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన సిపిఐరామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని,9వ డివిజన్ జనగామ లోని రెమాండ్స్ ట్రైలర్ సమీపంలో గత రెండు రోజుల క్రితం తీవ్ర గాలి దుమారానికి పెద్ద వేపచెట్టు రోడ్డు కు అడ్డంగా పడిపోయిందని, అకస్మాత్తుగా ఎవరైనా చూడకుండా ఈ రోడ్డు పై వాహనదారులు వెళితే రాత్రి పూట ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని,కనుక అట్టి చెట్టును సంబంధిత సిబ్బందిచే,తొలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ కమిషనర్ కి ఒక ప్రకటనలో..సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ కోరారు.



# ఫర్టిలైజర్ షాపులపై విజిలెన్స్ బృందం ఆకస్మిక తనిఖీలు

బయ్యారం:జూన్.12.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కొత్తపేట-గంధంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల గురువారం మదీనా ఫర్టిలైజర్ షాప్ నందు విజిలెన్స్ బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్,లైసెన్స్ ఇన్వాయిస్‌లు ప్రిన్సిపల్స్ సర్టిఫికెట్లు,గోడౌన్లు,ప్రతి ఉత్పత్తి విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు తదితర రికార్డులను,గోడౌన్ లలో స్టాక్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.మండలంలో పలు షాపులలో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాంజీ,విజిలెన్స్ బృందం సీఐ ఎండీ హన్నన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చరిత్రలో నిలిచిపోయేలా బాదేపల్లి హైస్కూల్ శతాబ్ది సంబరాలు చేసుకుందాం

**- శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి**

జడ్చర్ల మే 12, (నిజం చెపుతాం)బాదేపల్లి బాలుర బెడ్పిహైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా చేసుకుందామని స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. హైస్కూల్ 100ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం పూర్వ విద్యార్థుల కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్, మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హైస్కూల్ 100ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కో ఆర్డినేషన్ కమిటి తేది నిర్ణయిస్తే మూడురోజుల ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ తో పాటు మంత్రులను ఆహ్వానించే బాధ్యత తనదేనన్నారు. మూడు రోజుల సంబరాలు మునుపెన్నడు ఎక్కడ జరగిని విదంగా చేసుకుందామని, అందుకు తనవంతు పూర్తి సహాకారం అందిస్తానన్నారు. అయితే శీతాకాల విడిదికి హైదరాబాద్ వచ్చే రాష్ట్రపతిని ఆహ్వానించి అదే సమయంలో




వేడుకలు జరుపుకుందామని కో ఆర్డినేషన్ కమిటి సభ్యులు తెలియజేస్తున్నారని, అందుకోసం ముఖ్యంత్రి ద్వారా ప్రయత్నిద్దామన్నారు. త్వరలోనే కో ఆర్డినేషన్ కమిటిని ముఖ్యమంత్

# సునీల్ కుటుంబానికి అండగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

ఏటూరునాగారం(ములుగు) జూన్12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్ ఇటీవల హఠాత్ మరణం చెందిన విషయం తెలిసింది వారి కుటుంబానికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జర్నలిస్టులు సునీల్ కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో ఆర్థిక సహాయం రాష్ట్ర అధ్యక్షులు 30 వేల రూపాయలు చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా బానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ట్రైబల్ జర్నలిస్టుల కు అందరికీ టి డబ్ల్యూజేఏ అండగా ఉంటుందని ఆపద సమయంలో మేమున్నామనే భరోసా బాధిత కుటుంబానికి కల్పించడం మంచి ఉద్దేశమని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాలాజీ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్



నాయక్,ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నేతావత్ సుధాకర్, హన్మకొండ అధ్యక్షులు హుస్సేన్ నాయక్, జిల్లా కార్యదర్శి ముకులోతు శరత్, హన్మకొండ కోశాధికారి సిద్దు నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు పోరిక, లావుడియా రాజు నాయక్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ సమీపంలో నీటిని తొలగించండి

ఇచ్చోడ జూన్12(నిజం చెపుతా%శీ% న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని వర్షపు నీరు నిల్వచేరి ఇబ్బంది పడుతున్నామని ఆటో యూనియన్ నాయకులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విన్నవించారు.గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.నీరు నిల్వడంతో ఆటోలు ,బస్సులు,నిలుపలంటే ఇబ్బందిగా ఉందని, మా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే అనిల్ యాదవ్ సానుకూలంగా స్పందించారని యూనియన్ సభ్యుడు సబీర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నరు.



# పెంచిన బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలి

**- బీజేవైఎం మండల అధ్యక్షుడు**
**- ముడుగు ప్రవీణ్ కుమార్**



జన్నారం , జూన్ 12 , (నిజం చెపుతాం న్యూస్): పెంచిన బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలని బీజేవైఎం జన్నారం మండల అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తూనే విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలను పెంచడం విద్యార్థులకు అన్యాయం చేయడమే అని ఆయన అన్నారు.విద్యార్థులకు ఆయన ఇచ్చిన హామీలను అమలు చేయలేదని మండిపడ్డారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ ల అందజేత

జన్నారం , జూన్ 12 , (నిజం చెపుతాం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ అన్నారు. గురువారం ఉదయం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని జువ్విగూడా ప్రాథమిక పాఠశాలలో తన చేతుల మీదుగా విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్ లు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనూష , పుట్టిగూడ గ్రామావాసులు దేవిదాస్ సూదం , అంగన్వాడీ టీచర్ శ్యామల , తదితరులు పాల్గొన్నారు.



# మోగిన బడి గంట...

**- సెలవుల అనంతరం తెరచుకున్న పాఠశాలలు**
**- విద్యార్థుల సంఖ్య పెరుగుదలకు ఉపాధ్యాయుల కసరత్తు**
**- నోట్ బుక్స్ టెక్ష్ బుక్స్ యూనిఫామ్ పంపిణి**

తలమడుగు జూన్ 12( నిజం చెపుతాం ప్రతినిధి ): వేసవి సెలవుల అనంతరం అన్ని పాఠశాలలు గురువారం పునఃప్రారంభం అయ్యాయి ఇన్ని రోజులు వేసవి సెలవుల్లో సేద తిరిన విద్యార్థులు తిరిగి పుస్తకాలతో పోటీ పడడానికి పాఠశాల వచ్చారు ఈ విద్య సంవత్సరము మెదటి రోజున ఆనందంగా మొదలు పెట్టడానికి పాఠశాలల్లో తరగతి గదులను అందంగా అలంకరించి ప్రవేశ ద్వారాలకు మామిడి తోరణాలు కట్టి పండగ వాతావరణంలో విద్యార్థులకు స్వాగతం పలికారు ఉపాధ్యాయులు మండల కేంద్రం లోని పాఠశాల తో పాటు సుంకిడి కాజ్జర్ల భారంపూర్ ఖోడదు అలాగే వివిధ గ్రామలలో గల పాఠశాల విద్యార్థులకు తొలిరోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫాంల పంపిణీ చేశారు అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య పెరుగుటకు అలాగే ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తెచ్చేందుకు ఇప్పటికే బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి బడీడు బడి మానేసిన పిల్లలను కొత్త విద్యార్థులను వచ్చే విధంగా ఉపాధ్యాయులు కార్యక్రమలు నిర్వహించారు బడిని భారం అనుకోకుండా ఇష్టం తో చదివితే చదివిన చదువే విద్యార్థుల ఉన్నత శికరాలకు చేర్చుతుందని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శేకేర్ ఏంఈవో వెంకట్ రావ్ కాజ్జర్ల హెడ్ మాస్టర్ కొమ్ము జ్యోతి శంకర్ ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి రాజేందర్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు





# అతివేగమే ప్రమాదానికి కారణం ఆటో డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో ప్రమాదం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే నిర్మల్ నుండి వైకుంఠపు వైకుంఠాపూర్ బయలుదేరిన ఆటోలో దాదాపు అందాజ 12 మంది ప్రయాణికులు ఎక్కడంతో నిర్మల్ నుండి బయలుదేరిన ఆటో టిఎస్ 18 టి2216 ఆటోను డ్రైవర్ శ్రావణ్ అతి వేగంగా నడపడంతో కాల్వ గ్రామం దాటిన తర్వాత ఆటో పల్టీ కొట్టడంతో ధోనిగామ గ్రామానికి చెందిన శ్రావణ్ తండ్రి సాయినాథ్ అను అతను తన ఆటోలో నిర్మల్ నుండి తాంద్ర గ్రామానికి ప్రయాణికుల తో వెళ్తూ కాల్వ గ్రామ శివారు దగ్గర తన ఆటోను అతివేగం అజాగ్రత్తగా నడుపుకుంటూ ఆటో అదుపు కోల్పోయి ఆటో పల్టీ కొట్టడం వలన తాంద్ర గ్రామానికి చెందిన ఆశన్న తండ్రి సాయన్న వయసు 50 సంవత్సరాలు కులం ముదిరాజ్ అను అతనికి తలకు తీవ్రమైన రక్త గాయమై అక్కడికక్కడే మృతి చెందడంతో ఆటోలోని మిగతా నలుగురిని హుటాహుటిన నిర్మల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు సంఘటన స్థలాన్ని పరిశీలించిన దిలావర్ పూర్ ఎస్సై పి.రవిందర్ ఆటో డ్రైవర్ పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు




# ఇంద్రవెల్లి గురుకుల కాలేజీలో ఖాళీ సీట్లకు అడ్మిషన్లు

ఇచ్చోడ జూన్ 12(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ లోని బాలికల గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీ కోసం అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపల్ శ్రీ ప్రియ తెలిపారు. కాలేజీలో ఎంపీసీ, బైపిసి కోర్సులలో ఉన్న ఖాళీ సీట్ల కోసం పదో తరగతి పాసైన ఎస్టీ విద్యార్థులు కళాశాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 15 వరకు దరఖాస్తులకు అవకాశం ఉందన్నారు.



# ఘనంగా పాఠశాలల పునఃప్రారంభ దినోత్సవ వేడుకలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12(నిజం చెపుతాం)ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యనందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో గురువారం పాఠశాల పునఃప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కూల్ యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యతో పాటు, మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థులు అభ్యాసంలో ఉత్తమంగా రాణించాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రతీ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలనే చేర్పించాలని కోరారు. విద్యా ప్రమాణాల పెంపు కోసం జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి అదనపు కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాధికారి పి. రామరావు, ఉపాధ్యాయులు, అభివృద్ధి సమితి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.




# నిర్మల్ పట్టణంలో అదనపు కలెక్టర్ విస్తృత పర్యటన

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12 (నిజం చెపుతాం)వర్షాకాలం ముందు నాళాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నిర్మల్ పట్టణంలోని జౌలీ నాళ, చైన్ గేట్ నాళ, దివ్యనగర్ పార్క్, రాంజీ గోండు విగ్రహ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరద నీటి ప్రవాహానికి అంతరాయం కలగకుండా నాళాల్లో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించాలని సూచించారు. ప్రజలు నాళాల్లో చెత్త వేయకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి వర్షాకాలానికి ముందు నాళాల శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహిస్తే, వరదల సమస్య తలెత్తదని చెప్పారు. పట్టణంలోని పార్కులను శుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, పార్కులకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు హరి భువన్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.



# వర్షాకాలం వరద నష్ట నివారణపై కలెక్టర్లకు మంత్రి పొంగులేటి సూచనలు...





ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో జూన్ 12 నిజం చెపుతాం)రాష్ట్రంలో వర్షాకాలం నేపథ్యంలో వరదల కారణంగా జరిగే నష్టాన్ని నివారించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కృష్ణ, గోదావరి నదుల పరివాహక జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈసారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని, అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. గతంలో వరదలతో నష్టం జరిగిన ప్రాంతాల్లో ముందే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల తలెత్తే ఏమైనా సమస్యలు, నివేదికలను తక్షణమే ప్రభుత్వానికి అందజేయాలన్నారు.సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో గతంలో సంభవించిన వరదలపై అధ్యయనం చేసి ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించామని, ఎలాంటి అపాయాలు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేర నిరూపణలో సరికొత్త టెక్నాలజీ...

**- నేటి నుంచి నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నేరగాళ్ల విషయం లో సరికొత్త టెక్నాలజీ అంబిస్ ను ఉపయోగించడం జరుగుతుంది**
**- జిల్లా వ్యాప్తంగా 12 పోలీసు స్టేషన్ లకు అంబిస్ టెక్నాలజీ పరికరాలను పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12 (నిజం చెపుతాం)ప్రస్తుత టెక్నాలజీ యుగం లో నేరగాళ్లు తెలివి మీరుతున్నారు, దర్యాప్తు అధికారులకు చిక్కకుండా ఎత్తు కు పై ఎత్తులు వేస్తున్నారు, గతం లో వేలి ముద్రల ఆధారంగానే నేర దర్యాప్తు చేసేవారు, కానీ ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక అంబిస్ టెక్నాలజీ తో కాలి ముద్రలు, ఐరిస్, ముఖ కవళికలు, ఎత్తు, బరువు చేతి రాత, ఇలా ప్రతి విషయాన్ని నమోదు చేయవచ్చుజిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా వ్యాప్తంగా మొత్తం12 పోలీసు స్టేషన్లకు ఈ అంబిస్ పరికరాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గతంలో అఫిజ్ టెక్నాలజీ ఉపయోగించి లైవ్ స్కానర్ ద్వారా నేరగాళ్ల వేలిముద్రలు,అర చేతి ముద్రలు మాత్రమే తీసుకునేవాళ్ళం ,కానీ ఇప్పటి నుండి అత్యాధునిక టెక్నాలజీ అయిన అంబిస్ ను ఉపయోగించడం జరుగుతుంది,ఈ అంబిస్ టెక్నాలజీ లో డెల్ ఆప్టిప్లెక్స్ ఆల్ ఇన్ వన్ 7420(సిస్టమ్), ఐరిస్ స్కానర్ బి.ఎమ్-20(కళ్ళ స్కానర్),ఎప్సన్ వి 39 స్కానర్(పాద ముద్రల స్కానర్ )లాజిటెక్ సి 270 వెబ్ క్యామ్(నేరస్థుల ఫోటోలను నిక్షిప్తం చేసే పరికరం),హెల్త్ సెన్స్ బిఎస్ 161 (ఎలక్ట్రానిక్ వెయ్యింగ్ మెషిన్), ఎమ్.ఎస్.సి.డి(చెకింగ్ పరికరం)పాపిలోన్ పామ్ లైవ్ స్కానర్ పరికరాలను జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల పంపిణీ చేశారు.ఈ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా నేరగాళ్ళ యొక్క పూర్తి సమాచారం అనగా ముఖ కవళికలు, ఐరిస్ (కళ్లు),ఎత్తు,బరువు, మరియు పాదముద్రల ను తీసుకొని డేటాబేస్ సర్వర్ లో నిక్షిప్తం చేయడం జరుగుతుంది, తద్వారా ఆ నేరగాళ్లు మళ్ళీ ఎప్పుడైన నేరం చేసి పట్టుబడినప్పుడు ఈ అంబిస్ టెక్నాలజీ ఉపయోగించి, నేరగాళ్లను చాలా సులభంగా గుర్తిస్తామని పేర్కొన్నారు.ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ట్రైనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ డివైస్ ల వినియోగం గురించి ఎలాంటి సందేహాలున్న ఫింగర్ ప్రింట్ ఇంచార్జి ఏ.ఎస్ఐ కిరణ్ తో నివృత్తి చేసుకోవాలని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ల పై నైపుణ్యత కలిగి తమ,తమ పోలీసు స్టేషన్ లలో నమోదు అవుతున్న వివిధ రకాల నేరాలు,సస్పెక్ట్ చెక్ పింగర్ ప్రింట్స్ సేకరించి, కేసుల చేదనకు కృషి చేయాలని సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)ఉపేందర్ రెడ్డి,భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్,ఇన్స్పెక్టర్ లు నైలు,ప్రవీణ్ కుమార్, క్రిష్ణ,డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఆర్ఐ లు రాం నిరంజన్ రావ్ (అడ్మిన్), శేఖర్, రామక్రిష్ణ, ఎస్ఐ లు, ఆర్ ఎస్సై లు మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# మంత్రాలు చేస్తున్నాడన్న అనుమానంతో వృద్ధుడి హత్య

లోకేశ్వరం,జూన్ 12 (నిజం చెపుతాం) మంత్రాలు చేస్తున్నాడన్న అనుమానంతో వృద్ధున్ని హత్య చేసిన ఘటన లోకేశ్వరం మండలంలోని నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. లోకేశ్వరం ఎస్సై అశోక్ వివరాలు ప్రకారం గురువారం ఉదయం 11:30 గంటల పసమయం లో గడ్డం పోసులు వయసు (64) అనే వ్యక్తి తన ఇంటి నుండి పొలానికి వెళ్తుండగా నగర్ బస్టాండు వద్ద అదే గ్రామానికి చెందిన గడ్డం గంగాధర్ మరియు గడ్డం సాయిలు ఇద్దరు కలిసి సంవత్సరం క్రితం తన 17 నెలల కూతురు అదేవిధంగా రెండు నెలల క్రితం గంగాధర్ యొక్క రెండు ఆవులు చనిపోయయని, అదేవిధంగా గత కొన్ని సంవత్సరాల నుండి తన తల్లి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుందని వీటన్నిటికీ గడ్డం పోసులు చేతబడి చేయడమే కారణమని భావించి ఇద్దరు కలిసి గడ్డం పోసుల్ని నగర్ బస్టాండ్ దగ్గర కాపు కాసి తమ తో తెచ్చుకున్న సిమెంట్ ఇటుకతో తలపై కొట్టి హత్య చేశారు. ఇట్టి విషయమై మృతుని కొడుకు గడ్డం



సాయన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని అవినాష్ కుమార్ ఏ ఎస్ పి భైంసా, జి మల్లేష్ సిఐ ముధోల్ లు ఎస్ ఐ అశోక్ తో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించారు.

# గోల్కొండ బోనాలను ఘనంగా నిర్వహిస్తాం...

గండిపేట్, జూన్ 12 (నిజం చెపుతాం): గోల్కొండ బోనాలను ఘనంగా నిర్వహిస్తామని ప్రముఖ సంఘ సేవకులు రాజు వస్తారు దేవాదాయ శాఖ ఈవో వసంత ఆలయ కమిటీ చైర్మన్ చంటిబాబు తెలిపారు గోల్కొండ కోట లో శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయ వృత్తి పని వారి సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన గోల్కొండ కోట శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆలయం కు వచ్చే భక్తుల కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా సూచించారు. ముఖ్యంగా అమ్మవారికి సమర్పించే బోనాలు మహిళలు ఎత్తుకొని వస్తారని వారికి ఇబ్బందులు కలువుగాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ



సలహాదారులు నర్సింగరావు, సాయిబాబా చారి, శంకర్, ఆలయ వృత్తి పని వారి అధ్యక్షులు తంగడపల్లి శివశంకర్, జి. సుధీర్, డప్పురవి, బాబురావు తోపాటు వృత్తిపని వారి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 12 ( నిజం చెపుతాం) ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రుల సమావేశం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో నాణ్యమైన బోధన అందిస్తున్నామని సకల సౌకర్యాలు ఉన్నాయని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం విజయ మధుసూదన్ రావు మంగళ భాను



ప్రకాష్ ప్రతాప్ లక్ష్మణ్ శిరీష నిర్మల శశిరేఖ శ్రీదేవి నరసింహా నర్సింలు రఘురాం రెడ్డి సాయికిరణ్ పాల్గొన్నారు

# అమ్మబాబోయ్ వర్షాకాలం షురూ గురు...

శేరిలింగంపల్లి, జూన్ 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – రాత్రి కురిసిన అకాల వర్షానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గోపినగర్ లో చెరువు దెగ్గర ఉన్న స్థానికులు చాలా ఇబంధులు పడ్డారు ఇంకా ఏనియేండ్లు మాకు ఈ దుస్థితి, పిల్లలకి స్కూల్స్ స్టార్ట్ హోవడం తో అందరు వాలా వాలా ఊరులోకి వచ్చారు. ఈ వర్షం వాళ్ళ దోమలు, డ్రైనేజీ లీకేజీ వాలా చాలా ఇబంధులు రోగాల భారీ పడుతున్నారు దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం ఎందుకంటే రోడ్డుకు సరిహద్దులో ఉండే డ్రైనేజీని వర్షాకాలం రాబోయే ముందే క్లీన్ గా చేసి పెట్టాలి మరి క్లీన్ లేకపోవడంతో రోడ్డు మీద పడ్డ వర్షం



అంతా ఇంటి ముందుకు వెళ్లడం జరిగినవి వెంటనే ప్రభుత్వం స్తంభించాలని ప్రభుత్వంని కోరుతున్నారు స్థానికులు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 12(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గ పరిదిలోని పలు మండలాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహయ నిధి ద్వార మంజూరైన చెక్కులను గురువారం రోజున అందజేసారు నారాయణఖేడ్ మండలం నమ్లిమెట్ గ్రామానికి చెందిన బేగారి శంకరయ్య గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 22,500 రూపాయలు,సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువుకు చెందిన ఎ.పండరి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహయ నిధి ద్వార మంజూరైన 45,000 రూపాయలు,నగల్గిద్ద మండలం పిర్య నాయక్ తండాకు చెందిన రాథోడ్ రావణ్ గారికి 12,000 రూపాయలు, కంగ్టి మండలం చాప్ట(కె) గ్రామానికి చెందిన మలిగే శివకుమార్ గారికి ముఖ్యమంత్రి సహయ నిధి ద్వార మంజూరైన 49,500రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు నాగాల్గిద్ద మండల పార్టీ అధ్యక్షులు పండరి,నారాయణఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,మాజీ సర్పంచ్ సంతు,నాయకులు లక్ష్మారెడ్డి,శివకుమార్, కుమార్, అనిల్ గౌడ్, సందీప్, యాదయ్య, మనయ్య,యాదయ్య, దస్తగిరి,సతీష్,దుర్గగౌడ్,మార్చుల్,లడ్డు, శ్రీధర్ పటేల్,మాజీ సర్పంచ్ బసప్ప,ప్రశాంత్ సాగర్,రాజేష్ తదితరులు ఉన్నారు.

# యూనిఫార్మ్స్ ను పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...




శేరిలింగంపల్లి,జూన్ 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై నిబద్ధతతో పని చేస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, శేరిలింగంపల్లి కార్పొరేటర్ సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి సురభి కాలనీలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్ లను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరమని అన్నారు. విద్యార్థులకు శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి సహాయపడతాయని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థులు కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటారు మరియు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంటారని అందుకు తన వంతు సహకారంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో స్పోర్ట్స్ మెటీరియల్ అక్షరాల రూ. 1 లక్ష రూపాయల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్ ను శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం రత్న కుమారి, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, సురభి కాలనీ ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సెంట్రల్ పార్క్ ఫేస్–2 ప్రెసిడెంట్ అరుణ, జనరల్ సెక్రటరీ వేణు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లక్ష్మి, ఉదయకుమారి, దుర్గా భవాని, సూర్యప్రభ, వీరేశం, కేశవ రెడ్డి, అశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మహేశ్వరి, మల్లికాంబ, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, పద్మజ, పద్మకుమార్, విజయ, సిద్ధిరమేశ్వర్, నర్సింలు, స్థానిక మహిళలు లక్ష్మి, జయమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 12(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం రోజు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా హైదరాబాద్ బాచేపల్లి గ్రామ వాస్తవ్యులు జక్కుల యాదగిరి గారి సౌజన్యం తో శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి సహకారమూలచే 300000 రూపాయలతో విలువైన ఆర్ఒ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగిందిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను కూడా ఈ పాఠశాల లోనే 5 వ తరగతి వరకు ఇక్కడే విద్యను అభ్యసించానని ఈ పాఠశాలకు నాకు ఎంతో విడదీయలేని బంధం ఉందని ఈ పాఠశాలలో నాకు ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయని ఎమ్మెల్యే విద్యార్థులతో వారి జ్ఞాపకాలను గుర్తు చేశారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అందుకు అనుగుణంగానే పాఠశాలలు ప్రారంభం కాకముందే విద్యార్థుల యొక్క నోటు పుస్తకాలను విద్యార్థుల యొక్క యూనిఫాం లను పాఠశాల ప్రారంభం అయిన మొదటి రోజే విద్యారులకు అందిస్తున్నాం అని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికఆహారాన్ని అందించాలని ఉద్దేశం తో మధ్యాహ్నం భోజనం లో మంచి ఆహారాన్ని అందిస్తున్నాం అని అలగే 10 వ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం సమయంలో స్పెషల్ తరగతులను ప్రభుత్వం నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థులకు స్నాక్స్ లను కూడా అందివ్వడం జరుగుతుందని వారు అన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇంత మంచి పనులను చేపడుతుంది కావున విద్యార్థులు కూడా మంచిగా చదివి గొప్ప స్థాయికి ఎదగాలని విద్యను నేర్పిన గురువులకు మరియు మీ తల్లి తండ్రులకు మంచి పేరును తీసుకొనిరావాలని విద్యార్థులకు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం పాఠశాల యొక్క విద్యార్థులు ప్రతి తరగతి యొక్క విద్యార్థులకు మొదటి, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు పాఠశాల తరఫున కొంత మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నారాయణఖేడ్ డిఎస్పీ వెంకట్ రెడ్డి,మండల విద్యాధికారి విశ్వనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో ముగిసిన భూభారతి సదస్సులు

## - తాహాసిల్దార్ వినయ్ సాగర్...

మాడ్గుల జూన్ 12 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని గత ఎనిమిది రోజులుగా తాహాసిల్దార్ వినయ్ సాగర్, డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి లు రెండు బృందాలుగా ఏర్పడి నిర్వహించిన భూభారతి సదస్సులు గురువారం ఇర్విన్ గ్రామంతో ముగిసాయని తాహా సిల్దార్ వినయ్ సాగర్ చెప్పారు. గురువారం ఇర్విన్ లో నిర్వహించిన భూభారతి సదస్సులో పలు రకాల భూ సమస్యలపై 141 దరఖాస్తులు వచ్చినట్టు తాహాసిల్దార్ వినయ్ సాగర్ తెలిపారు. గత వారం రోజులుగా 15 రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి పలు రకాల సమస్యలను పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని తాహాసిల్దార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో, సిఐ వేణుగోపాలరావు,ఎస్సై



రాఘవేందర్ గౌడ్,తాహాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పలు రకాల సమస్యలపై వచ్చిన రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడిబాట...

గండిపేట్, జూన్ 12 (నిజం చెపుతాం): అబిడ్స్ చీర గల్లీలోని చాదర్ఘాట్-2 ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో గురువారం బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగారెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సోమయ్య సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోయి భీమన్న అవార్డు గ్రహీత కే మురళీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . ఈ పాఠశాల లో తాను పూర్వ విద్యార్థిని చెప్పారు. తన చిన్నతనం అంతా ఇక్కడే కొనసాగిందని వివరించారు. రాష్ట్ర




ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. మధ్యాహ్నం భోజనంలో కూడా సన్న బియ్యంతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు వడ్డిస్తోందని అన్నారు. అంతేకాకుండా ఏకరూప దుస్తులు, పుస్తకాలు వంటి సౌకర్యాలను సమకూరుస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం వేదిక నిర్మాణానికి తన వంతు సహాయాన్ని సమకూరుస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల డిప్యూటీ ఐఓఎస్ విశ్వనాథం, సీనియర్ జర్నలిస్ట్ పసుపులేటి వెంకట రమణ, ఉపాధ్యాయులు మంజులా రెడ్డి సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేయూత ఆర్థిక సహాయం



పాలేరు, జూన్ 12 ( నిజం చెపుతాం న్యూస్ ) 12-06-2025న గురువారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోనాయిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేయూత ఆర్థిక సహాయంకొనాయిగూడెం గ్రామంలో ఉప్పు సీతమ్మ గత కొంతకాలం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు నేలకొండపల్లి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతరాములు చేతుల మీదగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొడాలి గోవిందరావు, మండల నాయకుడు బచ్చలకూరి నాగరాజు, మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి, జంగం లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ తురక పాపయ్య, మాజీ వైస్ సర్పంచ్ వడ్లమూడి నరసయ్య, మేకల వెంకటేశ్వర్లు, మేకల అర్జున్ రావు, కన్నా రెడ్డి, కొమ్మినేని విజయబాబు, పగడాల సైదులు, లింగనబోయిన వీ స్వామి, మేకల పేరయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి హయంలో పాలేరు అన్నివిధాలా అభివృద్ధి



పాలేరు జూన్ 12 ( నిజం చెపుతాం న్యూస్ ) తిరుమలాయపాలెం మండల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి137మందికి సుమారు రూ.45 లక్షలు విలువ చేసే చెక్కుల పంపిణీ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హయంలో పాలేరు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. 137 మందికి సుమారు రూ. 45లక్షలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చిందని పేర్కొన్నారు. అలాగే మంత్రి పొంగులేటి కూడా పాలేరు నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారన్నారు. విద్య, వైద్యం, రోడ్లు, విద్యుత్, తాగునీరు, సాగునీరు ఇలా వేటికి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడంలో ముందున్నారని తెలిపారు.

# మరణించిన వారి కుటుంబాలకు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం



పాలేరు జూన్ 12 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలం లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు పది వేలు అందజేత మృతుల కుటుంబాలకు సాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చిన స్థానిక కాంగ్రెస్ నాయకులునేలకొండపల్లి మండలం లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా పది వేల సహాయాన్ని మృతుల కుటుంబాలకు అందజేశారు.మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, ఖమ్మంజిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, నేలకొండపల్లి మండల బీసీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడి బోయిన వెంకటేశ్వర్లు, పాలేరు నియోజకవర్గ సేవాదల్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు, ముంద్ర నాగప్రసాద్, మక్తల రామకృష్ణ. గార్లపాటి లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్" పై అవగాహన

**- డాక్టర్.వరికుటి సుబ్బారావు జిల్లా క్షయ నివారణ అధికారి**

బోనకల్, జూన్ 12, నిజం చెపుతాం మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల వైద్యాధికారిని వేముల స్రవంతి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ వైద్యాధికారి, డాక్టర్ వరికుటి సుబ్బారావు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులు, దూమపానం అలవాటు, మద్యపానం అలవాటు, గత 5 సంవత్సరాలలో టిబి మందులు వాడిన వారు, వారి కుటుంబ సభ్యులు, హెచ్ఐవి, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు, తక్కువ బరువు, బిఎం ఐ18 కంటే తక్కువ ఉన్న వారు, టీబీ లక్షణాలు ఉన్నవారికి పరీక్షల నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అవసరమైన వారికి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి 102 వెహికల్ ద్వారా తరలించి ఎక్స్ రే కూడా చేయిస్తామని తెలిపారు. ఈ పరీక్షలో టిబి తేలిన వారికి, వారి బరువు ప్రమాణం చొప్పున ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. మోటమర్రి ఉప కేంద్రం పరిధిలో 64 అనుమానితులకు పరీక్ష కొరకు తెమడ శాంపిల్ను సేకరించినట్లు ఆయన తెలిపారు. ఎక్సరే కోసం శుక్రవారం 20 మందిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించనున్నట్లు తెలిపారు. క్యాంపు కి వచ్చిన వారికి టీవీ వ్యాధి పై అవగాహన కల్పించారు , వ్యాధి వచ్చి మందులు వాడి పూర్తిగా నయం అయిన వారితో మాట్లాడించారు, అలాగే ఐ సి టి సి వాహనం ద్వారా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోమందదానయ్య మెడికల్ సూపర్వైజర్.రాకేష్ మోటమర్రి పంచాయతీ సెక్రటరీ .సందీప్ - సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్.శివ - సీనియర్ టిబి ల్యాబ్ సూపర్వైజర్ .కే సింధు ఎం ఎల్ హెచ్ పి. టి లలిత ఏఎన్ఎం. నాగరాజు - ల్యాబ్ క్నీషియన్.వెంకటేశ్వర్లు లింక్ వర్కర్. ఐసీటీసీ వన్ పైలట్ - సలీం. బ్రహ్మం, గోపి, సైదులు- పంచాయతీ గుమాస్తాలు.ఉషా రాణి, నాగమణి, వెంకటరమణ, కళావతి, రత్న కుమారి, దేవమని- ఆశ కార్యకర్తలుపాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టు లను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అంటించాలి.

**- మూడోసారి మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు.**
**- సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు.**

బోనకల్ ,జూన్ 12. నిజం చెపుతాం:రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పూర్తి చేయాలనుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టులను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అంటించాలని సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధికారులను కోరారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికను రహస్యంగా చేయాల్సిన అవసరం ఏందన్నారు. ఎవరైతే నిజమైన అర్హత కలిగి ఉన్నారో వారిని అధికారులు లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లయితే వారి జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంటించాల్సిన అవసరం ఉందన్నారు. అలా అంటించడం వలన మొదటి లిస్టులో ఎవరికి ఇల్లు రెండవ లిస్టులో ఎవరికి వస్తుందో అసలు వస్తుందో రాదో అనే విషయాలు తేటతెల్లమవుతాయన్నారు. ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే ఈ నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు దక్కాల్సిందేనన్నారు. జూన్ 2న రాజావ్ యువ వికాసం అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని మరలా దాన్ని వాయిదా వేయటంలో ఆంతర్యమేంటో తెలియ చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందన్నారు. పది సంవత్సరాల కాలంలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ దేని అన్నారు. కెసిఆర్ తెచ్చిన అప్పుల కారణంగా రాష్ట్రంలో కొంత లోటు బడ్జెట్ ఉన్న మాట వాస్తవమేనని ఆ సాకుతో సంక్షేమ పథకాలు అమలు చేయటంలో ఆలస్యం వహించడం తగదు అన్నారు. మండలంలో నిర్మించదలచిన ఇందిరా డైరీ, ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ ఎప్పుడు నిర్మిస్తారో తెలియ చెప్పాలన్నారు. రాష్ట్రానికి కనీసం 1000 కోట్లు కూడా కేటాయించని కేంద్ర ప్రభుత్వం గురించి మాట్లాడుకోవడం సమయం వృధా అన్నారు. బిజెపి నాయకులకు తెలంగాణ రాష్ట్ర మీద ఆవగింజంతైన ప్రేమ లేదన్నారు. వారికి చీము నెత్తురు ఉంటే మోడీ దగ్గరకు వెళ్లి తెలంగాణ రాష్ట్రానికి పదివేల కోట్ల రూపాయలకు తగ్గకుండా నిధులు తీసుకురావాలన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామం నుండి రాపల్లికి మధ్యలో రోడ్డు కొరకు రెండు గ్రామాల ప్రజలు గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న కొత్త కొత్త రోడ్లకు శంకుస్థాపనలు చేస్తున్నారు కానీ ఆ రెండు గ్రామాలను కలిపే రోడ్డు మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకుల సీత కన్ను కారణంగా ముందుకు సాగటం లేదన్నారు.



మండలంలోని ప్రజల ఎదుర్కొనే సమస్యలపై రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. బుధవారం జరిగిన 17వ మండల మహాసభలో ఆయనను తిరిగి మూడోసారి మండల కార్యదర్శిగా ఎన్నుకున్న సిపిఐ సభ్యులకు, జిల్లా రాష్ట్ర నాయకత్వానికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జెక్కుల రామారావు, మండల కౌన్సిల్ సభ్యులు కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు తదితరులు ఉన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను అంతం చేయడానికి జాతీయ ఉద్యమం చేద్దాం

**- ఎంఈఓ స్వర్ణ జ్యోతి**
**- ఎయిడ్ సంస్థ మండల కమిటీ ఆర్గనైజర్ నాగుల జ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గాంధీ బొమ్మ సెంటర్ మణుగూరు, నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ స్వర్ణ జ్యోతి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని బాల కార్మికులు గా మారకూడదు అని పిలుపునిచ్చారు ఈ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఏర్పాటుచేసిన మీటింగ్ లో ఎంఈఓ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైనందున బడి ఈడు పిల్లలందరినీ కూడా పాఠశాలలో చేర్పించాలని ఎవరు కూడా పని ప్రదేశంలో ఉండవద్దని తెలిపారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాల కార్మికులను రక్షించడానికి ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్న యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థలను అభినందించారు డైరెక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిపాలన మరియు ఇతర శాఖల సమన్వయంతో బాల కార్మిక రహిత జిల్లాగా కలను త్వరలోనే సహకారం చేసుకుందామని గత కొంతకాలంగా ఆపరేషన్ స్మైల్స్ ముష్కన్ లాంటి ప్రత్యేక సందర్భాలలో రిస్కు ఆపరేషన్ నిర్వహించి బాల కార్మికుల్లో శ్రమదోపిడికి గురైై పిల్లలను రక్షించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ లో భాగస్వామిగా ఉంటూ భారతదేశంలోని బాలల కోసం పనిచేసే అతిపెద్ద పౌర సామాజ నెట్వర్క్ పిల్లల రక్షణకు అంకితం చేయబడి 418 జిల్లాల్లో పనిచేస్తుందని బాల కార్మికులు బాల్యవివాహాలు బాలలపై లంగిక దాడులు మరియు బాలల అక్రమ రవాలకు వ్యతిరేకంగా అత్యంత చురుకుగా పోరాడుతుందని తెలిపారు బాల కార్మిక పునరావాస నిధిని ఏర్పాటు చేయడం ప్రమాదకర వృత్తుల జాబితాలో విస్తరించడం, స్థానిక అవసరాల ఆధారంగా రాష్ట్ర నిర్దిష్ట విధివిధానాలకు స్థలం సుస్థిరాభివృద్ధి లక్ష్యం 2030 కల్లా సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు, లేబర్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ బాలలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఎవరైనా బాండెడ్ లేబర్ గా పిల్లలను పనిలో పెట్టుకుంటే వారి మీద చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని ఫైన్లు విధిస్తామని తెలిపారు. మణుగూరు ఏరియా హాస్పిటల్ ఆర్ ఎం ఓ గౌరీ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలందరూ పౌష్టికరమైన ఆహారం తినాలని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండాలని అలాగే బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా బడికి వెళ్లాలని సూచించారు. మణుగూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మనీషా మాట్లాడుతూ పిల్లలకి స్మార్ట్ మొబైల్స్ ఇవ్వకూడదని దానివలన చాలా చెడు పరిణామాలు ఎదురవుతున్నాయని సాధ్యమైనంత వరకు పిల్లలకి స్మార్ట్ ఫోన్ ఇవ్వకూడదని ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి యాప్లు వాడకూడదని సూచించారు, బాల కార్మికులు ఎవరైనా చూసినా కనిపించిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి లేదా తమ స్టేషన్ కి సమాచారాన్ని అందించాలని తెలిపారు.ఎయిడ్ సంస్థ ఆర్గనైజర్ నాగుల జ్యోతి మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ప్రారంభమైనందున ప్రజలు తల్లిదండ్రులు అధికారులు అందరూ కలిసి నూరు శాతం పాఠశాలలో నమోదు జరిగే విధంగా కృషిచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించడానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయునీలు ధనలక్ష్మి, కల్పనాదేవి,పద్మ ఎయిడ్ సంస్థ బాధ్యులు కుటుంబరావు, మౌనిక తదితరులు పాల్గొన్నారు




# ఖమ్మం జిల్లాకే వన్నె తెచ్చిన మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 26వ వర్ధంతి

పాలేరు జూన్ 12 ( నిజం చెపుతాం న్యూస్ )ఉమ్మడి ఖమ్మం జిల్లా కి అన్నంమెతుకై ఆకలిమంటలను చల్లార్చిన ముఖ్యమంత్రి గా ఒకే ఒక్కడు. సర్దార్ జలగం వెంగళరావు 26వ వర్ధంతి సందర్భంగా స్మృత్యంజలి.1953 వ సంవత్సరం జలగం వెంగళరావు నాయకత్వంలో "వరంగల్ నుండి ఖమ్మం జిల్లా" ఏర్పాటు. సత్తుపల్లి" ఖమ్మం జిల్లాలోనే ప్రతిస్టాత్మకమైన నియోజకవర్గం మన జిల్లా అభివ్రద్దిలో జలగం క్రమ శిక్షణ,కార్యదీక్ష ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపుని తెచ్చిపెట్టాయి. 1969 లో ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల మంత్రి గా ఉన్నారు1973లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు.సమర్థవంతమైన ముఖ్యమంత్రిగా పరిపాలన సాగించారు1986-89 కాలములో రాజీవ్ గాంధి ప్రధాన మంత్రి గా ఉన్నప్పుడు కేంద్ర పరిశ్రమల మంత్రిగా ఉన్నారుఆ మహనీయుడు తెలుగు జాతికి చేసిన సేవలు మరువ లేనివి మంజిరాపై సింగురు ప్రాజెక్ట్, పోచంపాడు ప్రాజెక్టు, కరీంనగర్ దిగువమానేరు బ్యాలెన్స్ రిజర్వాయర్,శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు, రామగుండం సూపర్ థర్మల్ స్టేషన్ మరియు పాల్వంచ విజయవాడ దిగువ సిలేరులలో విద్యుత్ కేంద్రాలువిద్యాభివృద్ధి కొరకు మండలానికొక పాఠశాల ఉండే పరిస్థితి ని మార్చి ప్రతీ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేసిన దురంధరుడు ఇవి కాక మరెన్నో కాలేజీలు మరెన్నో విద్యారంగ సంస్థలు స్థాపించారు. సర్దార్ జలగం వెంగళ రావు మే 04 1921 లో జన్మించారు. జూన్12 1999 లో స్వర్గస్తులైనారు.



## రైతు భరోసా (వ్యవసాయ పెట్టుబడి సహాయ పథకం వానాకాలం 2025-26)లి కు దరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్లి**

బోనకల్, జూన్ 12, నిజం చెపుతాం:బోనకల్ మండల పరిధిలో కొత్తగా పట్టాదారు పాస్బుక్ పొందిన రైతులు వానాకాలం రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్ఆధార్ కార్డు జిరాక్స్బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ దరఖాస్తు ఫారం ,పైన తెలుపబడిన పత్రాలను సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈవో) కి సమర్పించాలి. 05-06-2025 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్ లో ఉన్న పట్టాదారుల డేటా రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూపరిపాలన ప్రధాన



కమిషనర్(సి సి ఎల్ ఏ) నుండి పొందబడింది. డిజిటల్ సంతకం అయిన రైతులు అర్హులు.గతంలో రైతు భరోసా పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు అని ఆయన తెలిపారు.

## పినపల్లి హైస్కూల్లో పుస్తకాల పంపిణీ...

**- పాల్గొన్న గుండాల ఎంపీటీసీగొంగడి వెంకటరామిరెడ్డి**

భద్రాచలం జూన్ 12 నిజం చెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎటపాక మండలం,గుండాల కాలనీలోని పినపల్లి హైస్కూల్లో 2025 - 2026 నూతన విద్యా సంవత్సరం గాను జూన్ 12వ తేదీన పిల్లలకు స్కూల్ రీ ఓపెనింగ్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిల్లలకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర ద్వారా పుస్తకాలను గురువారం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, స్థానిక సర్పంచ్ గుండి సీతా లక్ష్మి, మరియు ధనిశెట్టి సత్యనారాయణ ( ఎస్ఎంసీ చైర్మన్) చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ బాగా చదువుకొని ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా జీవితంలో ఎంత ఎదిగినా తల్లి, తండ్రి, గురువు, దైవం ఈ నలుగురిని మర్చిపోకూడదని ఈ సందర్భంగా వారికి తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని కూడా



ప్రతిరోజు స్కూల్లో నిర్వహించే గేమ్స్ పిరియడ్ ను ఉపయోగించుకోవాలని తద్వారా శరీరక ఫిట్నెస్ మరియు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ ధనిశెట్టి సత్యనారాయణ, స్కూల్ హెడ్మాస్టర్ శ్రీలక్ష్మి ఎస్ఎంసి సభ్యులు మరియు స్కూల్ స్టాప్ విద్యార్థిని,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పెంచిన బస్సు పాస్ చార్జీలను ఉపసంహరించుకోవాలి..

**- సిపిఎం ఆధ్వర్యంలో నిరసన..**

భద్రాచలం జూన్ 12 (నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్సు పాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు పాసులపై 20% నుండి 50% వరకు పెంచడం వల్ల ప్రజలపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. విద్యార్థుల బస్ పాస్ పై కూడా చార్జీలు పెంచడంతో సామాన్య విద్యార్థులపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. స్కూల్ ఓపెనింగ్ కావడంతో పల్లె ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు పాసుల ద్వారా వచ్చి చదువుకునే విద్యార్థులకు భారం అవుతున్నాయని అన్నారు. తక్షణమే పెంచిన బస్సు చార్జీలను ఉపసంహరించుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు పథకం పెట్టి వచ్చిన నష్టాన్ని ఈ



విధంగా చార్జీలు పెంచి సామాన్య ప్రజలపై భారాల మోపడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు,సంద్ర భూపేంద్ర, కుంజా శ్రీనివాస్, ఎస్ అజయ్ కుమార్,కోరాడ శ్రీనివాస్, ధనకొండ రాఘవయ్య, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, శాఖ కార్యదర్శిలు డి రామకృష్ణ,జి నాగలక్ష్మి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి ఎంపీడీఓ నారాయణ

భద్రాచలం జూన్ 12( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:భద్రాచలం మండలంలోని జగదీష్ కాలనీలో గల మండల పరిషత్.ప్రాథమికోన్నత పాఠశాలలో నేడు బడిబాటలో భాగంగా తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయులు సమావేశము, విద్యార్థులకు నోట్ పుస్తకములు, పాఠ్యపుస్తకములు మరియు యూనిఫామ్ అంద చేయుటకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయబడింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణ రావు,మాట్లాడుతూఉపాధ్యాయులువిద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.విద్యార్థులు చక్కగా చదువుకొని అభివృద్ధిలోకి వస్తే వారి కుటుంబాల యొక్క జీవనస్థితి మెరుగుపడుతుందని విద్యను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి టి.రమ, మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విద్యార్థులు అందరినీ క్రమశిక్షణ కలిగిన ఉత్తమ వ్యక్తులుగా సమాజానికి అందించాలని కోరారు. తల్లిదండ్రులు ప్రతినెల పి.టి.ఏం సమావేశాలకు హాజరుకావాలని వారి చిన్నారుల యొక్క అభివృద్ధిని





గమనించాలని కోరినారు. మన అవాస ప్రాంతంలో ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ బడులలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ,మండల విద్యాశాఖ అధికారి, చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వాష్ ఐ టి సి కోఆర్డినేటర్ రాజ్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ 15 రోజుల హుండీ ఆదాయం 86,85,307 రూపాయలు

**- బంగారం: 83 గ్రాములు**
**- వెండి: 05 కిలోల 500 గ్రాములు**

వేములవాడ,జూన్ 12,(నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి వినోద్, ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజ రాజేశ్వర సేవా సమితి వారు పాల్గొన్నారు.



## అణిచివేయబడ్డ జాతులు అభివృద్ధి కి..బి ఎస్పి అండ

**- బిఎస్పి. మండల అధ్యక్షుడు.. కొండా శరణ్**

చర్ల జూన్ 12 (నిజం చెపుతాం) ఎల్లవేళ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ అన్నారుమండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోగికార్ రామ్ లక్ష్మణ్ బీఎస్పీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ముందుగా పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ బహుజన్ సమాజ్ పార్టీ కండువా కప్పి సాదరంగా రామ్ లక్ష్మణ్ ని పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం రక్షింపబడితేనే ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలకు రక్షణ ఉంటుందని అన్నారు. బీఎస్పీ పార్టీ మాత్రమే భారత రాజ్యాంగ రక్షణకు నిజాయితీగా కృషి చేస్తుందని తెలిపారు.బిఎస్పి అధికారంలోకి రావడం ద్వారానే అణిచివేయబడిన అణగారిన జాతుల ప్రజల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గోగికార్ లక్ష్మణ్ బహుజన్ సమాజ్ పార్టీ చేసి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన చేరిక బహుజన ఉద్యమ బలోపేతానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఆదిపత్య అగ్రవర్ణ రాజకీయ కుట్రల నుండి బహుజన జాతులను బయటపడాలంటే బిఎస్పీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు



సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. బహుజన సమాజ్ పార్టీ నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో చేరిన రామ్ లక్ష్మణ్ కి ఆయన కుటుంబానికి పార్టీ నిరంతరం అండగా ఉంటుందని అన్నారు. బీఎస్పీ పార్టీని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సామల ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్ మండల కార్యదర్శి కొండా కౌశిక్ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్, ఉప్పరిగుడెం సెక్టార్ కార్యదర్శి మూడెం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఎస్సి ఎస్టి మైనారిటీల ల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

**- 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఒక్క కాంగ్రెస్ పార్టీ కే సాధ్యం**
**- ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు యాదవ్**

జూన్ 12 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో గల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం కొత్తగూడెం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గం ఎదుగుదలను ఓర్వలేని కొన్ని పార్టీలు బీసీలకు స్వతహాగా అన్యాయమే చేశాయి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు పెద్దపీట వేస్తుందని ఆయన అంటూ మంత్రివర్గంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేకూర్చాయి అని ఆయన అన్నారు పిసిసి కార్యవర్గంలో బీసీలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చారని రాబోయే రోజులలో జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో బీసీలకు42 శాతం టిక్కెట్లు ఇవ్వడం జరుగుతుందని జిల్లాలో ముగ్గురు బీసీలు అయినటువంటి మోత్కూరు ధర్మారావు నాగా సీతారాములు నల్లపు దుర్గాప్రసాద్ లకు రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియామకం చేసిన



పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి తుమ్మల డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్యకు జిల్లా ఎమ్మెల్యేలకు రాష్ట్ర ఓబిసి చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ ఓబీసీ అధ్యక్షులు అమడగాని జయప్రకాష్ ఓబీసీ జిల్లా కార్యదర్శి రంజిత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు మంత్రి పదవి ఇవ్వాలి

**- కోయల్ కార్ మస్తాన్,ఆరె కటిక జిల్లా అధ్యక్షులు**

వేములవాడ,జూన్,12,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలో 21 వార్డు లో ఆరె కటిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కోయల్ కార్ మస్తాన్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం నుండి గెలిచిన ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఆరెకటికే సంఘం ఆధ్వర్యంలో కోరారు.వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచిన నుండి నియోజకవర్గంలో అభివృద్ధితో పోటీ పడి నిత్యం ప్రజలలో ఉండుకుంటూ ప్రజలకు ఏమి జరిగినా తక్షణమే స్పందిస్తూ , ప్రజలకు అందుబాటులో ఉంటూ అనునిత్యం ప్రజలలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస కు మంత్రి కోటాలో ఇంకా మూడు ఇచ్చే మంత్రి



పదవిలో తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారి వెంట ధర్మరాజు, ఎల్లోజి, శ్రీధర్, మహేష్, శశి, రాజు, అంజయ్య, ఆరె కటికే యువకులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**- పుస్తకాలు మరియు యూనిఫామ్స్ ఇతర ఇతర వస్తువులను అమ్ముతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి**
**- ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్లా జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**

వేములవాడ,జూన్ 12,(నిజం చెపుతాం) ముస్తాబాద్ మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ముస్తాబాద్ లో ఉన్నా ప్రైవేటు పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తున్నాయని ఎల్కేజీ యూకేజీ చదివే విద్యార్థులకు వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని అదే కాకుండా పుస్తకాల పేరిట యూనిఫామ్స్ పేరిట వేల రూపాయల్లో పేరెంట్స్ నుండి దండుకుంటున్నారని తక్షణమే విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి ఈ యొక్క పాఠశాలల గుర్తింపులను రద్దు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో మౌలిక



సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న సమయంలో ప్రైవేటు విద్యాసంస్థలు యదేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని తక్షణమే ఏదైతే కార్పోరేటు ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయో వాటిపైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్,మండల నాయకులు త్రినేష్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం పాఠశాలలో పుస్తకాల పంపిణీ

వేములవాడ,జూన్ 12,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత ఉర్దూ మీడియం పాఠశాల ను వేసవి సెలవుల అనంతరం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులకు , తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు స్వాగతం పలికారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లు యూనిఫాంలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా, వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు ముహమ్మద్ అక్రమ్ మాట్లాడుతూ..పాఠశాల అభివృద్ధిలో వివిధ దశలలో ముఖ్యంగా తన అవిశ్రాంత కృషితో పాఠశాలను ఈ స్థాయికి తీసుకెళ్లిన దివంగత నాజర్ అలీ భాయ్,హాజీ భాయ్ గురించి ప్రస్తావించారు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా తన సహాయ సహకారాలు అందిస్తానని అక్రమ్ హామీ ఇచ్చారు.

# శాత్రాజుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలోప్రారంభం రోజునే విద్యార్థులకు టెక్ట్ బుక్స్, నోట్ బుక్స్ ,యూనిఫార్మ్ పంపిణీ

వేములవాడ జూన్ 12 (నిజం చెపుతాం(వేములవాడ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామమైన శాత్రాజుపల్లిలో ప్రారంభం రోజునే విద్యార్థులకు టెక్ట్ బుక్స్, నోట్ బుక్స్ మరియు యూనిఫార్మ్- 26 నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి పున:ప్రారంభ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డ్ మాజీ కౌన్సిలర్ సంగ హనుమవ్వ ప్రత్యేక అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ సంగ స్వామి యాదవ్, విశిష్ట అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నరోజ మల్లేశం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ సంగ స్వామి యాదవ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తప్పకుండా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామంటూ తెలుపుతూ వెంటనే పాఠశాలకు రంగులు వేయడం కోసం పెయింట్ ను అందజేయడం జరిగింది. ఇంకా ఈ ప్రభుత్వం పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు టెక్ట్ బుక్స్, నోట్ బుక్స్ మరియు యూనిఫార్మ్ అందించడం ఎంతో గర్వకారణం అని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. జీవనజ్యోతి మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం ఆనందోత్సహాలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అదే విధంగా పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెరగడానికి గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు ఎం. సదయ్య మాట్లాడుతూ పాఠశాలకు పెయింట్ ను అందించిన శ్రీ సంగ స్వామియాదవ్ కి




ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు టెక్ట్ బుక్స్, నోట్ బుక్స్ మరియు యూనిఫార్మ్ అతిథుల చేతులమీదుగా అందించడం జరిగింది.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు బి.మాధవి లత, ఎల్. కిరణ్ కుమార్, టి. సత్యనారాయణ, ఆర్. మల్లేష్, బి. శ్రీనివాస్ మరియు ఎల్. రవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్తంభంపల్లి తిరుపతి ఇందిరమ్మ కమిటీ మెంబర్, పాశం కిషన్ రెండవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గుడిసె శ్రీనివాస్ రెండవ వార్డ్ యూత్ అధ్యక్షులు, రేగుల నరసయ్య ఇందిరమ్మ కమిటీ మెంబర్, చంద్రగిరి విజయానంద్ ఇందిరమ్మ కమిటీ మెంబర్, గ్రామ యువకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత డా!! సి.నారాయణ రెడ్డి 12 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**- పొలాస నరేందర్ ,బి.అర్.ఎస్.పార్టీ నాయకులు,వేములవాడ నియోజకవర్గం**

వేములవాడ,జూన్ 12,(నిజం చెపుతాం)వేములవాడ మండలంలోని మారు మూల గ్రామమైన హన్మాజీపేట గ్రామంలో తేది:29-7-1931 లో జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత సింగిరెడ్డి నారాయణరెడ్డి జన్మించి,స్వగ్రామంలో కొంత వరకు చదువుకొని,పై చదువులను సిరిసిల్లా,కరీంనగర్ ,హైదారాబాద్ లాంటి నగరాలలో ఉన్నత చదువులు చదివినారని,ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు సాహిత్యంలో పోస్టు గ్రాడ్యుయేట్,డాక్టరేట్ పొందారని బి అర్ ఎస్ సీనియర్ నాయకులు పొలాస నరేందర్ అన్నారు.జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత సినారె ఏకాగ్రతతో,పట్టుదలతో,ఎంతగానో శ్రమించి వారు ఎన్నో కవిత్వాలను,పాటలను,గ్రంధాలను వ్రాశారని,సినారె గ్రంధాలు ఎన్నో భాషల్లోకి అనువాదం జరిగాయని, సినారె హిందీ,ఉర్దూ భాషల్లో కూడా కవితలు వ్రాశారని,1988 లో అత్యున్నత జ్ఞాన పీఠ అవార్డుతో పాటు,పద్మశ్రీ పురస్కారం,పద్మభూషణ్ పురస్కారం,నంది పురస్కారం, విశ్వవిద్యాలయాలనుండి గౌరవ డా క్టరెట్లను పొందారని నరేందర్ అన్నారు. సినారె పాటలు నవపారిజాతాలని,రసరమ్య గీతాలని,లలిత




రామనీయాలని,పదాలతో విన్యాసాలు చేయడమే కాదు,తను ప్రయోగించిన ప్రతి పదానికి సమర్థ మైన భావం ప్రకటించగలగడం సినారె ప్రత్యేకత అని,పౌరాణిక,చారిత్రక చిత్రాల్లోనే కాకుండా సాంఘీక చిత్రాల్లోను గీతాలు వ్రాశారని,వారు రాజ్యసభ సభ్యులుగా ఉండి వారి నిధులు పూర్తిగా ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగించారని నరేందర్ అన్నారు.

# కోట్ల సంపాదన మీకు- ప్రాణ నష్టాలు భవన నిర్మాణ కార్మికులకా

**- కొట్లాది రూపాయలు కన్స్ట్రక్షన్ లో కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం.**
**- పార్ట్మెంట్ పై నుండి కింద పడి మృతి చెందిన తాపీ మేస్త్రి**





కాకినాడ, జూన్ 12 (నిజం ప్రతినిధి): కాకినాడ విద్యుత్ నగర్ భాష్యం స్కూల్ వెనుక లో సుమన శ్రేణి అపార్ట్మెంట్ కన్స్ట్రక్షన్ లో గురువారం ఉదయం తాపీ మేస్త్రి పేరా బత్తుల శ్రీనివాస్ అపార్ట్మెంట్ నుండి పనిచేస్తుండగా పరంజి కర్ర విరిగి ప్రమాదవశాత్తు కింద పడిపోవడం జరిగింది. తోటి కార్మికులు చికిత్స నిమిత్తం ట్రస్ట్ హాస్పిటల్ కి తరలించారు. శ్రీనివాస్ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. తోటి కార్మికులు యూనియన్ కి సమాచారం తెలియజేయగా వెంటనే ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ %ఽ% కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అపార్ట్మెంట్ వద్ద కు వెళ్లి జరిగిన ప్రమాదాన్నిస్థలాన్ని సందర్శించి, ట్రస్ట్ హాస్పిటల్ వద్ద ఉన్న శ్రీనివాస్ కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం నాగరాజు కన్స్ట్రక్షన్ అధినేత అపార్ట్మెంట్ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించి పేరాబత్తుల శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, మృతుని కుటుంబానికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబానికి చెల్లించాలని, లేదంటే శ్రీనివాస్ మృతదేహాన్ని అపార్ట్మెంట్ వద్ద తీసుకొచ్చి ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. కోట్ల రూపాయల సంపాదనలు మీకు ప్రాణ నష్టాలు భవన నిర్మాణ కార్మికులు కా అని, కోట్ల రూపాయలతో కన్స్ట్రక్షన్లో చేపడుతున్న ఇంజనీర్స్, బిల్డర్స్ భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కన్స్ట్రక్షన్ రంగంలో ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ ప్రమాణికాలు పాటించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదాలు మరలా జరక్కుండా సేఫ్టీ మౌలిక సదుపాయాల పాటించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి విడనాడి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల ఆత్మ ఘోష ఈ ప్రభుత్వానికి కనబడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శ్రీనివాస్, నూకరాజు, నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, సురేష్, శివ, శేఖర్, బద్రి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ వివేక్ జన్మదిన వేడుకలు

**- అన్నదాన కార్యక్రమ ఏర్పాట్లు.**

గార్ల జూన్12, నిజం న్యూస్:- గార్ల మండలంలో డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ వివేక్ 47వ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.ప్రజల సేవే ప్రధాన కర్తవ్యంగా సేవలందిస్తున్న కిసాన్ పరివార్ సీఈవో, డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ గురువారం జూన్ 12, గార్ల మండలంలోని మున్నేరు వాగును సందర్శించి, వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వేడుకల సందర్భంగా కేక్ కట్టింగ్ చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. నలుగురికి అన్నం పెట్టడం చాలా సంతోషంగా తృప్తి పడుతున్నానని, ముందు ముందు మనమే కాకుండా మనతోపాటు సమాజాన్ని అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తానని వివేక్, అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాలోత్ శాంతికుమార్, కేలోత్ సాయికుమార్, గూగులోత్ సూర్య ప్రకాష్,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర



అధ్యక్షులు భీమా నాయక్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివవర్మ, డి వై గిరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి భరోసా

**- ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్**

కాకినాడ, జూన్ 12 (నిజం ప్రతినిధి):ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసు విషయంలో కుటుంబానికి ఎస్సీ కమిషన్ అన్ని విధాలుగా అండగా నిరుస్తుందని, కుటుంబ పోషణకు అవసరమైన సహకారం అందించాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్.జవహర్ అధికారులను ఆదేశించారు. గురువారం పెదపూడి మండలం గొల్లలమామిడాడలో వీధి సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్.జవహర్.. టీడీపీ ఇన్చార్జి ఎన్.మనోజ్, రెవిన్యూ, సోషల్ వెల్ఫేర్, ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వీధి సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు, అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అన్ని విధాలా ఎస్సీ కమిషన్ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ కేఎస్. జవహర్ మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా, గౌరవప్రదమైన ఎమ్మెల్సీ స్థానంలో ఉన్న అనంతబాబు..డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యాన్ని హత్య చేయడం దురదృష్టకరమన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబీకుల వాస్తవ పరిస్థితిని తెలుసుకునే ఉద్దేశంతో ఎస్సీ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా మామిడాడలోని వీధి సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం కృరమైన చర్యలతో పరిపాలన సాగించిందన్నారు. ఈ నేపథ్యంలో వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రీ ఇన్వెస్టిగేషన్ చేయడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటందన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక లీగల్ టీంను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. సుబ్రహ్మణ్యం కుటుంబం దైనందిన జీవనానికి



సంబంధించి స్థానిక శాసనసభ్యులు, అధికారులు చొరవ చూపాలన్నారు. ఏదైనా పాఠశాలలోగాని పంచాయతీలోగాని ఏ చిన్న అవకాశం ఉన్న ఔట్సోర్సింగ్ పద్ధతిలో తల్లికి ఉపాధి కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. కుటుంబాన్ని ఆదుకునే విషయంలో కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడంతో పాటు కుటుంబానికి న్యాయంగా రావలసిన అన్ని సదుపాయాలు అందేలా కమిషన్ కృషి చేయడం జరుగుతుందన్నారు. కుటుంబీకులకు అందజేసిన భూమి నిరుపయోగమైనది ఇచ్చారనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. అధికారులు వెంటనే దీనిపై దృష్టి పెట్టి, కుటుంబ సభ్యులు జీవనోపాధి పొందేలా అనువైన స్థలాన్ని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. వీధి సుబ్రహ్మణ్యం కేసు విషయంలో మొదటినుంచి కుటుంబానికి అండగా నిలిచిన పిట్టా వరప్రసాద్ ఇతర సభ్యులను చైర్మన్ జవహర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పెద్దిరాజు, తహసీల్దార్ పీవీ.సీతాపతి రావు, సాంఘిక సంక్షేమ శాఖ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు కే.రాధ, శేష్ కుమార్, డబ్ల్యూహెచ్ఓ ప్రసాద్ ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితితో విధులు నిర్వర్తించాలి





**- ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా సానుభూతితో ప్రవర్తించాలి.**
**- విధుల్లో ప్రతిభ కనపర్చిన సిబ్బందికి సన్మానించిన ఎస్పీ.**
**- జిల్లా పోలీసు సిబ్బందితో అవగాహన నిర్వహించిన ఎస్పీ.**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 12 (నిజం చెపుతాం)పోలీసు విధుల్లో క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందుతూ. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీసు శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనలో జిల్లాలో అన్ని ప పోలీస్టేషన్లో విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది పాత్ర కీలకమని జిల్లాలో పోలీసులు పోలీస్టేషన్లలో నిర్వహిస్తున్న విధులు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని పోలీసు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్కు వివిధ రకాలైన అభ్యర్థనలు, ఫిర్యాదులు, సమాచారం, సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా ఉండాలని వారి సమస్యను సావధానంగా విని పోలీస్ స్టేషన్లో న్యాయం జరుగుతుందని నమ్మకం, భరోసా, భద్రత కల్పించాలని తెలిపారు.మారుతున్న సమాజానికి అనుగుణంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, వివిధ వర్టికల్ విభాగాలలో మంచి ప్రతిభ కనబరచాలని, జిల్లా ఐటి సెల్ సేవలను వినియోగించుకొని, వర్టికల్ విభాగంలో వనపర్తి జిల్లాను ముందు వరుసలో నిలపడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు అనంతరం విధుల్లో మంచి ప్రతిమ కనబడుచిన పోల పోలీసుసిబ్బందిని ఎస్పీ శాలువా మెమోటాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, ఆత్మకూరు సిఐ, శివకుమార్, రిజర్వే ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, డిసిఆర్బి ఎస్సై, రవి ప్రకాష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక చట్టాలపై అవగాహన..





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 12 (నిజం చెపుతాం) ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలాజీ క్లాత్ షోరూం నందు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది జిల్లా న్యాయ సేవ సెక్రటరీ వి.రజిని మేడం ఆదేశానుసారం డిప్యూటీ లీగల్ ఎయిడ్ న్యాయవాది జి. ఉత్తరయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల బాలికలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని పిల్లలను పనిలో పెట్టుకోవద్దని ప్రాథమిక విద్యను పూర్తి చేసే వరకు ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్ట ప్రకారం పాఠశాలలకు పంపాలని కోరారు, అసిస్టెంట్ లీగల్ హెడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు ఎం రఘు, శ్రీదేవి మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళలపై హింస జరుగుతే చట్ట ప్రకారం శిక్షించబడతారని పని ప్రదేశంలో ఎవరైనా మహిళలు హింసకు గురైతే 15100 ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అలాగే మైనర్ బాలికలకు పెళ్లి చేయడం నేరమని చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం శిక్షించబడతారని తెలియజేశారు, మహిళలు గృహహింసకు గురైతే చట్ట ప్రకారం గృహహింస నుండి విముక్తి పొందవచ్చు అని వారికి తగిన భరణం కూడా చట్ట ప్రకారం వస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మి, శోభారాణి, పారా లీగల్ వాలంటర్ రవీందర్, శివప్రసాద్ మరియు బాలాజీ క్లాత్ షాప్ యజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 12 (నిజం చెపుతాం)ఖిల్లా ఘనపురం లో 20 కోట్ల రూపాయలతో 408 ఇందిరమ్మ ఇండ్లకు,పెద్దమందడి మండలం లో 376 ఇండ్లకు సంబంధించి 18 కోట్ల 80 లక్షల రూపాయలు విలువైన ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశాం.పట్టాల పంపిణీ చేయడం ఎంతో ఆనందాన్నిస్తోంది.వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఖిల్లా ఘణపురం, పెద్దమందడి మండల కేంద్రాల్లో గురువారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.10ఏళ్ల తెరాస పాలనలోగ్రామాల్లోని నిరుపేద ప్రజలు సొంత ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు,ఎదుర్కొన్నారన్నారు.గత పాలకులు నాడు ఏడాదికి 5 ఇల్లు ఇచ్చుకుంటు పోయిన నేడు ఇళ్లకు ఇంత డిమాండ్ ఉండేది కాదని ఎమ్మెల్యే అన్నారు.అయినా నేడు ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.కార్యక్రమంలో ఖిల్లా ఘనపురం, పెద్దమందడి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మిద్దాం...






**- వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 12 (నిజం చెపుతాం)బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మిద్దాం అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో హరిజనవాడ లో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. 14 సంవత్సరాల లోపు పిల్లలు అందరు కూడా కచ్చితంగా పాఠశాలలకు వెళ్లాలని సూచించారు. బాల బాలికలను పనిలోకి తీసుకున్న వ్యక్తులు కానీ సంస్థలు కానీ చట్టం ప్రకారం శిక్ష అర్హులు అవుతారు అని తెలియజేశారు. చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్, సీనియర్ సిటిజన్ యాక్ట్ గురించి తెలియజేశారు. అన్ని రకాల వర్గాల బాల బాలికలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందిస్తామని తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు వారి పాటలతో ప్రజలలో బాల కార్మికులు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, చిన్నమ్మ థామస్, కవిత, రాంబాబు,ఉత్తరయ్య , శ్రీదేవి , కృష్ణయ్య , పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ మొదటి కార్యవర్గ సమావేశం...





**- పట్టణ అధ్యక్షులు ఏ.రాజశేఖర్ గౌడ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 12 (నిజం చెపుతాం)పట్టణ అధ్యక్షులు ఏ.రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ప్రధాని నరేంద్ర మోదీ గారి 11 ఏండ్ల పాలన సందర్భంగా బిజెపి వనపర్తి పట్టణ కార్యశాల జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ హాజరయ్యారు. ఆయన మోదీ గారి 11 ఏండ్ల పాలన విజయాలను వివరించారుప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు 2014 నుంచి 2025 వరకు దేశానికి ప్రధానిగా సేవలు అందిస్తున్నారనీ ఈ కాలంలో పేదల అభివృద్ధికి మరియు దేశాభివృద్ధికి అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుంది ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రతి వ్యక్తికి 5 కేజీల ఉచిత బియ్యాన్ని కరోనా వచ్చినప్పటినుండి ఫ్రీగా అందిస్తున్నటువంటి ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుంది వనపర్తి పట్టణంలో బిజెపి బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.వనపర్తి పట్టణ టౌన్ ఇంచార్జ్ బి.శ్రీశైలం మాట్లాడుతూనిరుపేద కుటుంబాలకు వంట గ్యాస్ కనెక్షన్ మహిళల ఆరోగ్యం, సమయం మరియు వాతావరణం పరిరక్షణ కోసం ఎంతో ప్రయోజనకరం.కోట్లాది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ యిచ్చినటువంటి ఘనత నరేంద్ర మోడీ గారికి దక్కింది దేశ ప్రజల కోసం స్వచ్ఛభారత్ అభియాన్ ముద్ర బ్యాంక్ స్కిల్ ఇండియా మిషన్ పీఎం విశ్వకర్మ యోజన నోట్ల రద్దు ఆర్టికల్ 370 రద్దు ఈ దేశంలో ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించారని,మాజీ జిల్లా అధ్యక్షులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూట్రిపుల్ తలాక్ రద్దు ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి అయోధ్య రామ మందిరాన్ని ఇరువర్గాలను సంతోషపరిచి అతి సున్నితమైనటువంటి సమస్యను ఒక రక్తం బొట్టు కూడా చిందించకుండా రామ మందిరాన్ని కట్టడం జరిగింది అని తెలియజేశారు దేశ ప్రజలకు అందించడం జరిగింది ప్రధానమంత్రి జీవన్ బీమా యోజన సుకన్య సమృద్ధి పథకం ఆడపిల్లలకు నిరుపేదలకు వరం లాంటిదని తెలియజేయడం జరిగింది కావున నరేంద్ర మోడీ 11 సంవత్సరాల్లో చేసినటువంటి అభివృద్ధి గురించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు చెప్పి చైతన్యపరిచి విధంగా కార్యాచరణను ఏర్పాటు చేయాలని వారు కోరారు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుసబిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూగతంలో వనపర్తి పట్టణంలో మూడుసార్లుగా భారతీయ జనతా పార్టీకి ప్రజలు వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించారని ఈసారి మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవాలని బూత్ అధ్యక్షులకి నూతన కమిటీకి సీనియర్ నాయకులకి తెలియజేయడం జరిగింది.మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూవనపర్తి పట్టణంలో పెబ్బేర్ లో మున్సిపాలిటీలను కైవసం చేసుకుని అలాగే వార్డు మెంబర్లు జడ్పిటిసి ఎంపిటిసి స్థానిక సంస్థల ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి ముగించి వనపర్తి జిల్లాలో బాగా వేస్తుందని కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ సీతారాములు గారు జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపీనాథ్ యాదవ్,బండారు కుమారస్వామి, కోశాధికారి బాసెట్టి శ్రీనివాసులు, సుమిత్రమ్మ,బొడ్డుపల్లి వెంకటేష్ వెంకటేష్ నాయుడు పికిలి రాములు జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ బత్తిని మధు విజయ భాస్కర్ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎండి ఖలీల్ కాటమణి కృష్ణ గౌడ్ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు కల్పన, కొమ్ము శ్రీనివాసులు కవిత,సుగురు లక్ష్మి పట్టణ పట్టణ కోశాధికారి కూన శ్రీకాంత్ ఉపాధ్యక్షులు అశ్విని గోవింద్ సూర్యవంశంశీను కార్యవర్గ సభ్యులు ఉందే కోటి వెంకటేష్ లింగేశ్వర్ %ఖు%కల శివ గౌడ్ శ్రీకాంత్ యాదవ్ ఎల్ బాలరాజ్ చందు వసంత్ కుమార్ రెడ్డి రాయన్న సాగర్ విజయ సాగర్ ఓబిసి మోర్చా పట్టణాధ్యక్షుడు ఎన్ రవికుమార్ యువమోర్చా పట్టణ అధ్యక్షుడు మండల రాజు ఎస్సీ మోర్చ పట్టణం అధ్యక్షుడు ఆగపోగు చాణిక్య మహేష్ గౌడ్ పోతనపల్లి రవి సాగర్ వసీం, శివశంకర్ భూత్ అధ్యక్షులు కార్యవర్గం తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉర్దూ మీడియం పాఠశాలలో పుస్తకాల పంపిణీ



వేములవాడ,జూన్ 12,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత ఉర్దూ మీడియం పాఠశాల ను వేసవి సెలవుల అనంతరం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులకు , తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు స్వాగతం పలికారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లు యూనిఫాంలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా, వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు ముహమ్మద్ అక్రమ్ మాట్లాడుతూ..పాఠశాల అభివృద్ధిలో వివిధ దశలలో ముఖ్యంగా తన అవిశ్రాంత కృషితో పాఠశాలను ఈ స్థాయికి తీసుకెళ్లిన దివంగత సాజర్ అలీ భాయ్,హాజీ భాయ్ గురించి ప్రస్తావించారు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా తన సహాయ సహకారాలు అందిస్తానని అక్రమ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ కార్యదర్శి షాహిద్ పాషా, మసీదు అధ్యక్షులు మొహమ్మద్ బషీర్,విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, మదర్సా ఉపాధ్యాయులు ముహమ్మద్ బషీర్, రిజ్వానా బేగం, నీలం రాధిక, విజయ్ కుమార్, నుజత్ సుల్తాన,మహేంద్ర , వనితా పాల్గొన్నారు.

# ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన అత్యంత బాధాకరమైనది

**- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**
**- మెడికల్ హాస్టల్ పై పడటం ఇంకా బాధాకరం**



జూన్ 12 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిఈరోజు అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన చాలా హృదయ విదారకమైన సంఘటన ఈ దుర్ఘటనలో ప్రయాణికులు,సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం తీరని విషాద బాధని కలిగిస్తున్నదిముఖ్యంగా ఈ విమానం మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కూలిపోవడంతో విద్యార్థుల ప్రాణాలు పోవడం మరింత తీవ్ర విషాదంఈ హృదయ విధారకమైన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ నా హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను వారి కుటుంబాలకు మనోధైర్యం లభించాలని దేవుని కోరుకుంటున్నానుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సహాయ చర్యలు చేపట్టి మెడికల్ హాస్టల్ పై ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలి హాస్టల్ లో ఉన్న మెడికోలు మరణించినారు వెంటనే వారి కుటుంబాలను ఆదుకోవాలని అదేవిధంగా సిబ్బంది ప్రయాణికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

# ఓబీసీల పోరు బాట"...




సోమాజిగూడ జూన్ 12(నిజం చెప్తాం) సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో జన అధికార సమితి మెంబెర్స్ మాట్లాడుతూ ఆరు భారతీయ రాష్ట్రాలో ఆరేళ్లపాటు పరిశోధన జరిపి ఈ దేశంలో వెనకబడిన వర్గాలు (బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు వాటి పరిష్కారాలను " ఓబీసీ ల పోరు బాట" పుస్తకంలో సవివరం గా పొంధు పరిచారని, పుస్తక రచయితలు ప్రముఖ ఐఏఎస్ అధికారి మధ్య ప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి మరియు హైకోర్ట్ న్యాయవాది పృథ్వీరాజ్ సింగ్ లు, ఈ పుస్తకాన్ని మహాగాథా సంస్థ ప్రచురించింది. "ఓబీసీ ల పోరు బాట" పుస్తక రచయితలు ఆరు రాష్ట్రాలోని అధ్యాపకులు రాజకీయ నాయకులు, విద్యార్థి నేతలు, సామాజిక వేత్తలు ఇలా అనేక రంగాల వ్యక్తులతో చర్చలు జరిపి. ఓబీసీ వర్గాలలో పెరుగుతున్న అసహనాన్ని, వాటి ఆధారంగా ఏర్పడుతున్న సామాజిక, రాజకీయ ఉద్యమాల తీరులను పుస్తక రచయితలు విశ్లేషించి రాయడం జరిగింది.ఓబీసీల పోరు బాట" పుస్తకం తొమ్మిది విభాగాలుగా విభజించడం జరిగింది. ముఖ్యంగా కింది అంశాలపై లోతుగా అధ్యయనం చేయడం జరిగింది.బ్రిటిష్ పాలనలో కులవృత్తుల పై జరిగిన సామాజిక, ఆర్థిక దోపిడీ. కాకా కలేల్కర్ కమిషన్ నుండి మండల్ కమిషన్, న్యాయమూర్తి రోహిణి కమిషన్ వరకు జరిగిన పరిణామాలు.రిజర్వేషన్, రాజ్యాంగ న్యాయ విభాగాలపై ఉన్నత న్యాయస్థానాల తీర్పుల విశ్లేషణ, ప్రభుత్వ గణాంకాలు, అకడమిక్ అధ్యయనాలు, ఫీల్డ్ రీసెర్చ్ ద్వారా ఓబీసీ స్థితిగతుల సమగ్ర విశ్లేషణ చేశామని .ఓబీసీ మేనిఫెస్టో నూతన రాజకీయం కోసం మార్గ సూచికమని, ఈ పుస్తకం తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో 14-06-2025శ నివారం రోజున ఉదయం 10 గంటలకు సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీ (పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ) లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో ప్రముఖుల సమక్షం లో ఘనంగా " ఓబీసీల పోరు బాట" పుస్తకం ఆవిష్కరణ తో మార్కెట్ లోకి విడుదల చేయడం జరుగుతోంది. తెలిపారు, ఈ సమావేశం లో చీరాల నారాయణ, పరికిపండ్ల రాము, తిట్ల రమేష్ బాబు, పరికిపండ్ల సుమంత్, మల్కా రామస్వామి, కృష్ణమూర్తి పాల్గొన్నారు

# గుజరాత్ లో ఘోర విమాన ప్రమాదం...

**- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆకుల గోవర్ధన్..**



గండిపేట్, జూన్ 12 (నిజం చెపుతాం): గుజరాత్ అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా కు చెందిన విమానం మెడికల్ కాలేజీ పై కుప్పకూలి పోవడం తీవ్రమైన దుర్ఘటన సంఘటన అని కార్వాన్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఆకుల గోవర్ధన్ రావు అన్నారు. అహ్మదాబాదులో సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం లో గురువారం మధ్యాహ్నం లండన్ కు వెళుతున్న టేకప్ అయిన ఎయిర్ ఇండియా విమానం ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో అందులో ఉన్న 242 మంది ప్రయాణికులతో పాటు మెడికల్ కాలేజ్ వైద్యులు కూడా మృతి చెందిన సంఘటనతో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాన్ని కూడా విమానంలో ఉన్న ట్లు తెలిసిందని ఈ సందర్భంగా ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులందరికీ సంతాపం వ్యక్తం చేశారు. విమానం ఘోర ప్రమాదం జరగడంతో దర్యాప్తు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.